ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -175 | పేజీలు - 8 | వెల ̅03/- | శనివారం 3 అక్టోబర్ 2026




# కరవుసీమ ఇకపై కనకసీమ

మదనపల్లెలో "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్" శంకుస్థాపన

సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారన్న చంద్రబాబు

మూడేళ్లలో 36 ప్రాజెక్టులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వ్యాఖ్య

**మదనపల్లెఅక్టోబర్ 02( రిపబ్లిక్ న్యూస్) :**
కరవుపీడిత రాయలసీమ తలరాతను, రూపురేఖలను మార్చేందుకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను తీసుకొచ్చామని, ఈ ప్రాంతాన్ని ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'రాయలసీమ హార్టికల్చర్ హబ్', 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'లకు ఆయన శంకుస్థాపన చేశారు. 2లో...






## రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి : పవన్ కల్యాణ్

2లో.

రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు అంకురార్పణ

మదనపల్లెలో శంకుస్థాపన చేసిన నిర్మలా సీతారామన్, చంద్రబాబు

రైతులకు సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్న పవన్



## 'నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి..

రాష్ట్రానికి ఏం చేయగలనో చెప్పండి': అనంత్ అంబానీ

ఏపీలో రూ.1 లక్ష కోట్లతో సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్న రిలయన్స్

ఏఐ, డ్రోన్ల టెక్నాలజీతో రైతులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని వెల్లడి

ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న సీఎం చంద్రబాబు



2లో.



## మీరు నా ఆరాధ్య దైవం

మోదీతో అంటూ స్మిత్ భావోద్వేగం

హైదుబాయ్ హీరో పైలట్ స్మిత్ మచ్చర్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోదీ

స్మిత్ ధైర్యసాహసాలను కొనియాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

దాడి సమయంలో హనుమాన్ చాలీసా పఠించానని ప్రధానికి వివరించిన పైలట్

వైద్య సహాయంతో పాటు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన ప్రధాని

2లో.

## గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి

గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే మా పాలన

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

గాంధీ భవన్‌లో గాంధీ జయంతి వేడుకలు

హైదారాబాద్, అక్టోబర్ 02(ఆర్‌ఎన్‌ఏ):



**హైదారాబాద్, అక్టోబర్ 02( రిపబ్లిక్ న్యూస్) :**
గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళు లర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ మిగతాది 2లో...

## పాఠశాలల్లో అల్పాహార పథకం.

సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు



## ఉచ్చు బిగిస్తున్న ఈడీ..

వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డికి ఈడీ నోటీసులు

ఈ నెల 14న విచారణకు హాజరుకావాలని స్పష్టీకరణ

రూ.40 కోట్ల డీల్‌పై మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు

**అమరావతి అక్టోబర్ 02( రిపబ్లిక్ న్యూస్) :**
మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు, మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 14న హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. మిగతాది 2లో...



## హాకీలో స్వర్ణం

44 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మహిళల హాకీ టీమ్

ఆసియా గేమ్స్ మహిళల హాకీలో భారత్‌కు స్వర్ణ పతకం

ఫైనల్లో చైనాపై 1-0 తేడాతో ఉత్కంఠభరిత విజయం

2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించిన భారత్




**ఢిల్లీ అక్టోబర్ 02( రిపబ్లిక్ న్యూస్) :**
భారత మహిళల హాకీ జట్టు అద్భుతం చేసింది. ఏళ్ల తరబడి ఊరిస్తున్న ఆసియా గేమ్స్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. ఏకంగా 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ శుక్రవారం జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడింది. ఈ చారిత్రాత్మక విజయంతో భారత క్రీడా ప్రపంచంలో సంబరాలు అంబరాన్నంటాయి. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు 1-0 తేడాతో చైనాపై గెలుపొందింది. ఆట తొలి క్వార్టర్‌లోనే లాల్‌రెమ్‌సియామి హ్మార్జోతే అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేసి భారత్‌కు ఆధిక్యాన్ని అందించింది. మిగతాది 2లో...

# గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి

చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల'ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

................

# హాకీలో స్వర్ణం

(మొదటి పేజీ తరువాయి

ఆ తర్వాత చైనా గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ, భారత రక్షణ శ్రేణి గోడలా నిలిచింది. ముఖ్యంగా, గోల్ కీపర్ సవితా పూనియా ఒక కీలకమైన పెనాల్టీ స్ట్రోక్‌ను అడ్డుకుని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. చివరి నిమిషం వరకు ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత అమ్మాయిలు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు.భారత మహిళల హాకీ జట్టుకు ఆసియా క్రీడల్లో ఇది రెండో స్వర్ణం మాత్రమే. చివరిసారిగా 1982లో న్యూఢిల్లీలో జరిగిన ఆసియా గేమ్స్‌లో భారత్ స్వర్ణం సాధించింది. మళ్లీ ఇన్నేళ్లకు ఆ ఘనతను పునరావృతం చేసింది. ఈ విజయంతో భారత జట్టు 2028లో జరగనున్న లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించడం మరో విశేషం. ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఫైనల్‌కు ముందు సెమీఫైనల్లో దక్షిణ కొరియాపై 2-0 తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ చారిత్రాత్మక విజయంపై క్రీడా లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. కాగా, తాజా స్వర్ణంతో ఈ ఆసియా క్రీడల్లో భారత్ బంగారు పతకాల సంఖ్య 16కి పెరిగింది.

# ఉచ్చు బిగిస్తున్న ఈడీ..

ఈ కేసులో రూ.40 కోట్ల డీల్ జరిగిందనే ఆరోపణలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది.

వివేకా హత్య కేసులో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. 2025 ఆగస్టులో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేసింది. హత్య కోసం కుట్రదారులు సమకూర్చాలనుకున్న రూ.40 కోట్లు ఎక్కడి నుంచి తీసుకురావాలనుకున్నారు? అంత పెద్ద మొత్తాన్ని వారికి ఎవరు అందించారు? అనే కోణంలో ఈడీ ఆరా తీస్తోంది. అలాగే, హత్యలో పాల్గొన్న నిందితులకు అడ్వాన్స్‌గా ఇచ్చిన రూ.4 కోట్ల నగదు మూలాలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసింది. 2019 నుంచి నిందితులు, అనుమానితుల బ్యాంకు లావాదేవీలు, నిధుల కదలికలపై నిశితంగా పరిశీలిస్తోంది.ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ ఇప్పటికే పలువురిని విచారించింది. అప్రూవర్‌గా మారిన దస్తగిరితో పాటు ఇతర నిందితులైన ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్‌రెడ్డిలను ప్రశ్నించి వారి నుంచి కీలక వివరాలు సేకరించింది. దీనికి కొనసాగింపుగా గతంలో ఆగస్టు 21న హైదరాబాద్, కడప జిల్లాల్లోని ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో భాగంగా ఎంపీ అవినాష్ రెడ్డి నివాసంలో లెక్కల్లో చూపని రూ.24 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నగదుతో పాటు రెండు లాకర్ల తాళాలు, కొన్ని కీలకమైన దస్త్రాలను కూడా అప్పట్లో సేకరించారు.గత సోదాల్లో లభించిన ఆధారాలు, ఇతర నిందితుల విచారణలో వెల్లడైన అంశాల ఆధారంగానే తాజాగా అవినాష్ రెడ్డిని ప్రశ్నించాలని ఈడీ నిర్ణయించినట్టు తెలుస్తోంది. వివేకా హత్యకు ముందు, ఆ తర్వాత జరిగిన ఆర్థిక లావాదేవీలు, నిధుల మళ్లింపు మార్గాలపై అవినాష్ రెడ్డి నుంచి వివరాలు రాబట్టే అవకాశం ఉంది. ఈ పరిణామంతో వివేకా హత్య కేసులో దర్యాప్తు మరోసారి కీలక దశకు చేరుకుంది.

# పాఠశాలల్లో అల్పాహార పథకం.

## సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు

**హైదరాబాద్, అక్టోబర్ 02( రిపబ్లిక్ న్యూస్) :**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి.జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరపున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరపున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరు 13 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం..

## వాయుగుండంగా మారే చాన్స్

**అమరావతి అక్టోబర్ 02( రిపబ్లిక్ న్యూస్) :**

నైరుతి రుతుపవనాల సీజన్‌లో తీవ్ర వర్షపాత లోటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌కు వాతావరణానికి సంబంధించిన మరో కీలక అప్‌డేట్ వచ్చింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని, ఇది వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ శుక్రవారం వెల్లడించింది. దీని కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది.సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, అక్టోబర్ 12వ తేదీన ఉత్తర అండమాన్ సముద్రంపై ఉపరితల ఆవర్తనం ఏర్పడనుంది. దీని ప్రభావంతో అక్టోబర్ 13 నాటికి అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయి. ఈ అల్పపీడనం పశ్చిమ, వాయవ్య దిశగా ప్రయాణిస్తూ మరింత బలపడనుంది. అక్టోబర్ 15 నాటికి ఇది దక్షిణ, మధ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో వాయుగుండంగా మారవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో దీని గమనం, తీవ్రతపై మరింత స్పష్టత వస్తుందని, వాతావరణ పరిస్థితులను బట్టి మార్పులు ఉండవచ్చని పేర్కొన్నారు.

కాగా, ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో (జూన్ 1 - సెప్టెంబర్ 30) రాష్ట్రంలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో సగటున 589.7 మిల్లీమీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా, కేవలం 383.6 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 34.9 శాతం వర్షపాత లోటు ఏర్పడింది. ఈ నేపథ్యంలో బంగాళాఖాతంలో ఏర్పడనున్న ఈ వాతావరణ వ్యవస్థ ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయా లేదా అనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# మీరు నా ఆరాధ్య దైవం

## మోదీతో అంటూ స్మిత్ భావోద్వేగం

**అక్టోబర్ 02( రిపబ్లిక్ న్యూస్) :**

విమానంలో తోటి పైలట్ దాడిని ఎదుర్కొని, 174 మందికి పైగా ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన ఫ్లైదుబాయ్ విమాన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం యూఏఈలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్మిత్ యోగక్షేమాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు.

ఆయన ధైర్యసాహసాలను కొనియాడుతూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధాని నుంచి ఫోన్ కాల్ రావడంతో స్మిత్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనకు అతిపెద్ద ఆరాధ్య దైవం, ఆదర్శప్రాయుడు ప్రధాని మోదీయేనని, ఆయనతో మాట్లాడే అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదని ఆనందం వ్యక్తం చేశారు.

దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాక్‌పిట్‌లో ఉన్న కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై తోటి పైలట్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి కుప్పకూలినప్పటికీ, స్మిత్ అసామాన్యమైన ధైర్యాన్ని ప్రదర్శించారు. చివరి క్షణంలో కాక్‌పిట్ డోర్ లాచ్‌ను నొక్కి తలుపు తెరిచారు.

దీంతో ప్రయాణికులు వెంటనే లోపలికి ప్రవేశించి, దాడి చేస్తున్న పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. స్మిత్ సమయస్ఫూర్తి వల్ల 9/11 తరహా పెను ప్రమాదం తప్పిందని, 174 మందికి పైగా సురక్షితంగా బయటపడ్డారని ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రధానితో సంభాషణ సందర్భంగా స్మిత్ ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను కష్ట సమయాల్లో ఉన్నప్పుడు హనుమాన్ చాలీసా పఠిస్తానని, విమానంలో దాడి జరిగినప్పుడు కూడా ప్రాణాలతో పోరాడుతూ హనుమాన్ చాలీసానే చదువుకున్నానని వివరించారు.

అనంతరం ప్రధాని మోదీ, స్మిత్ తల్లి గీతా బెన్‌తో కూడా మాట్లాడారు. భగవద్గీత విలువలు, బోధనలతో కుమారుడిని పెంచినందుకు ఆమెను అభినందించారు. స్మిత్ త్వరగా కోలుకోవడానికి అవసరమైన వైద్య సహాయంతో పాటు అన్ని విధాలుగా కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రధాని మోదీ వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# కరవుసీమ ఇకపై కనకసీమ

(మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాగునీరు అందిస్తే సీమ రైతులు బంగారం పండిస్తారని అన్నారు. రూ. లక్ష కోట్ల పెట్టుబడితో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, కరవు సీమ ఇకపై కనకసీమగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. 2026 అక్టోబర్ 2వ తేదీ ఈ ప్రాంత చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అదనంగా ఆరు లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలను విస్తరిస్తామని, ఈ హబ్ ద్వారా పంటల ఉత్పత్తి, ధరల స్థిరీకరణ సాధ్యమవుతుందని వివరించారు.

ఎన్టీ రామారావు ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళుతున్నామని, హంద్రీనీవా లేకపోతే మదనపల్లె ప్రాంతం వలసలతో ఖాళీ అయ్యేదని గుర్తుచేశారు. మూడేళ్లలో రూ.35,000 కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. హంద్రీనీవా ఫేజ్-2, వెలిగొండ ఫేజ్-2, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని 'ఆంధ్రా బిడ్డ' అని అభివర్ణించిన చంద్రబాబు, తిరుమలకు ఉచితంగా ఎలక్ట్రిక్ బస్సులు అందించడంపై ప్రశంసించారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయని, దాన్ని కూడా పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.



### రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి: పవన్ కల్యాణ్

రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే ప్రాజెక్టుకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. మదనపల్లెలో 'రాయలసీమ రైజింగ్' పేరుతో చేపట్టిన ఈ ప్రతిష్మాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... రూ. లక్ష కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ఈ ప్రాజెక్టుతో రాయలసీమ రైతుల తలరాతలు మారబోతున్నాయని, ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని అన్నారు. కష్టపడి పనిచేసే సీమ రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి, సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని కొనియాడారు. హార్టికల్చర్ హబ్‌తో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కూడా పునాదిరాయి వేశామన్నారు.

ఈ ప్రాజెక్టు ద్వారా సీమలోని కరవు పీడిత ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును గణనీయంగా పెంచుతామని, సూక్ష్మ సేద్యం ద్వారా నీటి సంరక్షణకు పెద్దపీట వేస్తామని పవన్ తెలిపారు. రైతులు పండించే నాణ్యమైన పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ మెగా ప్రాజెక్టులతో రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది మంది రైతులకు స్థిరమైన ఆర్థిక భద్రత లభిస్తుందని... ఈ ప్రాజెక్టు దేశ వ్యవసాయ రంగంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



### సీఎం చంద్రబాబు గారూ.. 'నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి.. రాష్ట్రానికి ఏం చేయగలనో చెప్పండి': అనంత్ అంబానీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల తనకున్న అభిమానాన్ని, రాష్ట్ర అభివృద్ధికి చేయూతనివ్వాలన్న తన సంకల్పాన్ని బలంగా చాటిచెప్పారు. "నన్ను మీ ఆంధ్ర బిడ్డగా భావించండి. రాష్ట్రానికి నేనేం చేయాలో, ఏ సేవ అందించాలో మీరే మార్గనిర్దేశం చేయండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆయన వినమ్రంగా కోరారు.

గ్లోబల్ హార్టికల్చర్ హబ్, 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' (ఐఎస్ఏ) శంకుస్థాపన కార్యక్రమంలో అనంత్ అంబానీ చేసిన ప్రసంగం సభికులను, వేదికపై ఉన్న ప్రముఖులను విశేషంగా ఆకట్టుకుంది. ఆయన ప్రసంగం ముగిసిన వెంటనే సీఎం చంద్రబాబు అనంత్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ కూడా ఆయన ప్రసంగాన్ని ప్రశంసించారు.



ఈ సందర్భంగా అనంత్ అంబానీ మాట్లాడుతూ.. రాయలసీమలో ఏర్పాటవుతున్న హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. "ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) తరహాలోనే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కూడా ఉన్నత ప్రమాణాలతో ఎదుగుతుంది. ఈ సంస్థ ద్వారా అన్నదాతలను వారి కమతాలకే సీఈఓలుగా మారుస్తాం. ఆంధ్రభూమి స్వర్ణభూమిగా మారడం ఖాయం" అని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కలలుగన్న 'వికసిత్ భారత్' స్వప్నాన్ని తనలాంటి యువత సాకారం చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటుకు దేశవ్యాప్తంగా రూ.1 లక్ష కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు వెల్లడించారు. 'కియో కృషి' ద్వారా రైతులకు జియో పూర్తి సహకారం అందిస్తుందని, 'దేశ్ సేవా-కిసాన్ సేవా' తమ నినాదమని స్పష్టం చేశారు. 'పశు సేవా హీ ప్రభు సేవా' అని తాను విశ్వసిస్తానని, 'వంతారా' ద్వారా జంతు సంరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఏపీలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అద్భుతంగా ఉందని, అందుకే రాష్ట్రం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని కొనియాడారు.

# పరిశుభ్రత సామాజిక బాధ్యత..

## స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర: సీఎం చంద్రబాబు

**నెలకు ఒక రోజైనా పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపు**

**పరిశుభ్రత ప్రభుత్వ బాధ్యతే కాదు, అది సామాజిక బాధ్యత అని స్పష్టీకరణ**

**చెత్తను సంపదగా మార్చే కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి**

**గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కృష్ణా, గోదావరి నదులు కలుషితమయ్యాయని విమర్శ**

**రాష్ట్రంలో వర్షపాత లోటుకు పారిశుద్ధ్య లోపాలు కూడా ఓ కారణమని వ్యాఖ్య**



**అఅమరావతి అక్టోబర్ 02( రిపబ్లిక్ న్యూస్) :**

పరిశుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛాంధ్ర సాధనలో ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ నెలకు ఒక్క రోజైనా తమ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలో జరిగిన "స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర" అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మనం అందించే నిజమైన ఆస్తి స్వచ్ఛాంధ్ర కార్యక్రమమేనని అన్నారు. కేవలం రోడ్లు శుభ్రంగా ఉంటే సరిపోదని, ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం చెత్తను ఒక సమస్యగా కాకుండా, సంపదగా చూస్తోందని, చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు.

గత ప్రభుత్వ హయాంలో పరిశుభ్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని చంద్రబాబు విమర్శించారు. వారి వైఖరి కారణంగానే కృష్ణా, గోదావరి నదులతో పాటు కాలువల్లోకి మురుగునీరు చేరి తీవ్రంగా కలుషితమయ్యాయని ఆరోపించారు. పర్యావరణంపై పడిన ఈ ప్రభావం వాతావరణ మార్పులకు కూడా దోహదపడిందని, ప్రస్తుతం రాష్ట్రం 53 శాతం వర్షపాత లోటును ఎదుర్కోవడానికి పారిశుద్ధ్య లోపాలు కూడా ఒక కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పౌరుడు స్వచ్ఛాంధ్రలో భాగస్వామి అయినప్పుడే స్వర్ణాంధ్ర లక్ష్యాలు నెరవేరతాయని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత పాటించిన గ్రామాలు, పట్టణాలు, వివిధ సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
శనివారం 3 అక్టోబర్ 2026

## సర్ లో ఓట్ల తొలగింపుపై సీఈసీ రాజీనామా చేయాలి..

### దేవనకొండలో వామపక్షాల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ఎదుట నిరసన..



**దేవనకొండ అక్టోబర్ 2 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భారీగా ఓటర్ల పేర్లు తొలగించడాన్ని నిరసిస్తూ, ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను తక్షణమే బర్తరఫ్ చేయాలని సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు కే. మద్దిలేటి శెట్టి, బి. వీరశేఖర్ లు డిమాండ్ చేశారు. శు క్రవారం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో దేవనకొండలో గాంధీ విగ్రహం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా, ప్రక్రియలో భారీగా ఓటర్ల పేర్లు తొలగించారని ఆరోపించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయా లేదా అనే విషయం కూడా తెలియని పరిస్థితి ఉందని, ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత ఎన్నికల సంఘం తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు నరసరావు, యూసుఫ్, సూరి, నరసింహులు, అశోక్, బజారి, భాస్కర్, తిమ్మప్ప, గిరిబాబు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కప్పట్రాళ్ల గ్రామ సభలో పాల్గొన్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ





**దేవనకొండ అక్టోబర్ 2 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**
దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గ్రామ సభలు కీలక వేదికలని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆమె అన్నారు. ప్రజలు తమ సమస్యలను గ్రామ సభల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాయలసీమ ప్రాంతాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని బొజ్జమ్మ తెలిపారు. ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా రాయలసీమ రైతులకు మరింత ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.కప్పట్రాళ్ల గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కప్పట్రాళ్ల బొజ్జమ్మ హామీ ఇచ్చారు.

## గ్రామ సభలో బాల్య వివాహ రహిత భారత్‌పై అవగాహన కార్యక్రమం టిడిపి నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున



**దేవనకొండ అక్టోబర్ 2 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలం, కప్పట్రాల్ల గ్రామం నందు నిర్వహించిన గ్రామ సభలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బాల్య వివాహ రహిత భారత్ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం మరియు బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది, ప్రతి బాలబాలికకు విద్యను కొనసాగించే అవకాశం కల్పిస్తూ, వారి బాల్యాన్ని కాపాడటం తల్లిదండ్రులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేయడమైనది. బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామస్థులందరూ సహకరించాలని, బాల్య వివాహానికి సంబంధించిన సమాచారం తెలిసినప్పుడు అధికారులకు తెలియజేయాలని సూచించడమైనది.అనంతరం బాల్య వివాహ రహిత భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించడమైనది. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున గ్రామ ప్రజలు , ఐసీడీస్ సూపెర్వైసోర్స్ చందన, షాహీన, ఐసీపీస్ టీం రంగమ్మ, సునీత , అంగన్వాడీ కార్యకర్తలు ,గ్రామ స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాయలసీమ రైజింగ్ కార్యక్రమానికి వర్చువల్ గా హాజరైన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





**ఆళ్లగడ్డ అక్టోబర్ 2రిపబ్లిక్ న్యూస్**
రాయలసీమను ప్రపంచ ఉద్యాన హబ్‌గా, 'ఫ్రూట్ బౌల్ ఆఫ్ ది వరల్డ్' (ప్రపంచ ఫలభాండాగారం)గా తీర్చిదిద్దే లక్ష్యంతో అన్నమయ్య జిల్లా బీకేపల్లి వేదికగా నిర్వహించిన 'రాయలసీమ రైజింగ్' కార్యక్రమం మరియు రూ.1 లక్ష కోట్ల అభివృద్ధి ప్రణాళిక ప్రారంభోత్సవం, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన వర్చువల్ సమావేశానికి ఆళ్లగడ్డ ఎంపీడీవో కార్యాలయం నుండి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రత్యక్షంగా అటెండ్ కావడం జరిగింది. ఈ వేడుకకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా మన ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని చాగలమర్రి క్లస్టర్ లో రూ.132.82 కోట్ల అంచనా వ్యయంతో ఉద్యాన సాగును 5,151.51 హెక్టార్ల నుండి 8,268.51 హెక్టార్లకు విస్తరిస్తూ, 5,203 మంది రైతులకు లబ్ధి చేకూర్చేలా ప్రత్యేక అభివృద్ధి పనులు చేపడుతున్నాం. రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా మన ప్రాంతాన్ని అన్నిరంగాల్లోనూ ముందుకు తీసుకెళ్తాం.అని ఎమ్మెల్యే తెలిపారు.

## దేవనకొండ సస్యశ్యామలంగా ఉందా.. కరువు కనబడడం లేదా..

**మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి..**
**ప్రకటించిన జాబితా అశాస్త్రీయమైనది..**
**ప్రభుత్వ వైఖరి పైదేవనకొండలో రాస్తారోకో నిర్వహించిన వామ పక్షాలు..**




**దేవనకొండ అక్టోబర్ 2 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితా చాలా అశాస్త్రీయంగా ఉందని కర్నూల్ అర్బన్ లో ఉన్న కరువు దేవనకొండ మండలంలో ప్రభుత్వానికి అధికారులు కనబడక పోవడం చాలా శోచనీయమని ప్రజల జీవితాలతో ఆటాడుకునే రాజకీయాలు ప్రభుత్వానికి సరికాదని వెంటనే దేవనకొండ మండలాన్ని కరువు మండలం ప్రకటించాలని సిపిఐ,సిపిఎం జిల్లా నాయకులు కె మద్దిలేటి శెట్టి బి వీర శేఖర్ , నరసారావు లు డిమాండ్ చేశారు ఈ మేరకు నిన్నటి రోజున ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో దేవనకొండ మండలంను చేర్చకపోవడన్నీ నిరసిస్తూ ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో దేవనకొండ బస్టాండ్ నందు రైతులతో కలిసి ఆ పార్టీల నాయకత్వం పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సూరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మద్దిలేటి శెట్టి, వీరశేఖర్, నరసరావులు మాట్లాడుతూ చుట్టుప్రక్కల ఉన్న అన్ని మండలాల్లో కరువుగా ప్రకటించి మధ్యలో ఉన్న దేవనకొండ మండలంలో కరువు లేదనడం చాలా విడ్డూరంగాను విచిత్రంగాను ఉందని, కళ్ళు లేని ధృతరాష్ట్రుని పాలన మాదిరిగా నేటి పాలకులు ఉన్నారని కరువు మండలాల ప్రకటనలో శాస్త్రీయత కొరబడిందని వారి విమర్శించారు ప్రభుత్వం మరియు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జూన్ జూలై దాదాపు 51 రోజులపాటు వర్షం లేదని అదేవిధంగా ఆగస్టు రెండో వారం తర్వాత 34 రోజులపాటు వర్షం లేదని ఇంతకాలం వర్షాభావ పరిస్థితులు నెలకుంటే పంటలు ఎలా చేతికొస్తాయని దిగుబడి ఎలా వస్తాయో అధికారులకు తెలియదాఅని వారు ప్రశ్నించారు దేవనకొండ మండలాన్ని కరువు రహితంగా చూపెట్టి రైతుల గొంతులు కోస్తున్నారని వారు ఆరోపించారు వేలకు వేల పెట్టుబడులు పెట్టిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, భరోసాగా ఉన్న ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అనుకుంటే చేతులెత్తేయడం తో రైతుల బాధ వర్ణాతితంగా ఉందని వారి పేర్కొన్నారు ప్రకృతి నిరాదరణ పాలకుల నిర్లక్ష్యంతో రైతులు మరింత కుంగిపోతున్నాడని ఆదుకోవలసిన ప్రభుత్వం చేతులెత్తేయడం దారుణమైన విషయమని పేర్కొన్నారు క్షేత్రస్థాయి రిపోర్టులు పరిశీలన తీసుకొని గ్రామాన్ని యూనిట్ గా సర్వే నిర్వహించి వర్షాభావాన్ని శాస్త్రీయంగా అంచనా కట్టి దేవనకొండ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ప్రజలు ఇంకా జగ మొండి గా ఉంటారని, కరువు ప్రకటించాల్సిందేనని వారు పేర్కొన్నారు కరువు మండలం ప్రకటించే వరకు రైతులతో కలసి ఉద్యమిస్తామని వారు పేర్కొన్నారు కరువు మండలాల ప్రకటించి నష్టపోయిన రైతుకి పంట నష్టపరిహారం బీమా పరిహారం ఉపాధి పనులు కల్పించాలని వారి డిమాండ్ చేశారు కరువు ప్రకటించకపోతే రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల నుండి గట్టి గుణపాఠం ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీల నాయకులు అశోక్, యూసుఫ్ భాష, మహేంద్ర ,శ్రీనివాసులు, బజారి, రవీంద్ర , బలరాముడు ,రంగన్న మధు, భాస్కర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## దేవనకొండ అభివృద్ధి కుంటుపడకుండా సమష్టిగా కృషి చేయాలి

### : కాకర్ల శాంతికుమార్

**దేవనకొండ అక్టోబర్ 2 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**
దేవనకొండ గ్రామ పంచాయతీ ఆవరణంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాకర్ల శాంతికుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు."అధికారులను విమర్శించడం మా ఉద్దేశం కాదు. దేవనకొండ మేజర్ గ్రామ పంచాయతీ అయినప్పటికీ, కొన్ని సమస్యల కారణంగా గ్రామ అభివృద్ధి ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదన్నది మా అభిప్రాయం. ఈ సమస్యలను అందరం కలిసి పరిష్కరించుకోవాలి" అని అన్నారు.

**గ్రామ సభలో కాకర్ల శాంతికుమార్ ప్రధాన డిమాండ్లు**

-అక్రమ తాగునీటి కనెక్షన్లను క్రమబద్ధీకరించి, పంచాయతీకి రావాల్సిన ఆదాయం పెంచాలి.
- గ్రామ పంచాయతీ స్థలాల ఆక్రమణలు, అనుమతులు




లేని నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలి.
- పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి.
- గ్రామ రహదారులు, తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలి.
- సిబ్బంది కొరత ఉన్నప్పటికీ అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.
గ్రామంలో తీవ్రంగా ఉన్న పందుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రభుత్వం సూచించిన విధంగా గ్రామానికి దూరంగా ప్రభుత్వ స్థలంలో వాటిని ఉంచేలా చర్యలు తీసుకోవాలి.
-వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లాలి.
- కాలువలు, చెరువుల్లో నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలి.ఈ సమస్యలను రాజకీయాలకు అతీతంగా ఇన్‌చార్జ్ కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం సమష్టిగా కృషి చేద్దామని కాకర్ల శాంతికుమార్ పిలుపునిచ్చారు.
"గ్రామ అభివృద్ధి ఒక్కరి బాధ్యత కాదు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సమష్టిగా పనిచేసినప్పుడే దేవనకొండ మరింత అభివృద్ధి చెందుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు







**ఆళ్లగడ్డ అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్**
జాతిపిత మహాత్మా గాంధీజీ 157 వ జయంతి వేడుకలు స్వతంత్ర భారత రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారి 122వ జయంతి వేడుకలను నేడు దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని వైపిపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద గాంధీజీ లాల్ బహదూర్ శాస్త్రి గారి చిత్రపటాలకు డాక్టర్ సి రామ్ గోపాల్ రెడ్డి, కే ప్రభాకర్ రావు ఆపోప రాష్ట్ర ఉపాధ్యక్షులు, గంగిశెట్టి వెంకటసుబ్బయ్య, చీఫ్ కన్వీనర్, టంగుటూరి సత్యనారాయణ, అధ్యక్షులు, సూరే గోవిందరాజులు,సెక్రటరీ, వంక దార రాజేంద్రప్రసాద్, ట్రెజరర్ క్రీడా కోచ్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు క్రీడా విద్యార్థులు తో కలిసి గాంధీజీ విగ్రహానికి గాంధీజీ లాల్ బహదూర్ శాస్త్రి జై చిత్రపటాలకు పూలమాల అర్పించి మహాత్మా గాంధీజీ కి జై లాల్ బహదూర్ శాస్త్రి కి జై భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలతో దేశభక్తితో ఘనమైన నివాళులర్పించారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి గాంధీజీ మార్గం దేశ భవిష్యత్తుకు ఆచరణీయం జై జవాన్ జై కిసాన్ లాల్ బహదూర్ శాస్త్రి గారి నినాదాలు స్ఫూర్తిదాయకం వారి దేశభక్తి నీతి నిజాయితీ విలువల రాజకీయాలు నేటి రాజకీయ నాయకులకు నేటి తరానికి మార్గదర్శకం నాడు ప్రపంచమంతా హింసతో ఉద్యమాలు నడుస్తున్న వేళ భారత స్వాతంత్ర్య పోరాటానికి గాంధీజీ అహింస మార్గం ఎంచుకొని సత్యాగ్రహమనే ఆయుధంతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పడమట మార్గానికి తరిమికొట్టిన అహింస పోరాటయోధుడు సుదీర్ఘ కాలంలో జాతీయ ఉద్యమాలలో ప్రజలను పాల్గొనేటట్లు చేసి స్వాతంత్ర్య కాంక్ష రగిలించి భరతమాత తలరాతను మార్చిన విధాత తరతరాల యమ యాతన తీర్చిన వరదదాత గాంధీ మార్గం ప్రపంచానికే ఆదర్శం సామాజిక సంఘసంస్కర్తగా అహింస పోరాటయోధుడిగా అంటరానితనం మహిళా విద్య మహిళ పురుషుల సమానత్వం చేసిన సేవలు మహోన్నతమైనవి ప్రపంచానికే సత్యాన్ని అందించిన దార్శనికుడు భారతదేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే మహోన్నత వ్యక్తిగా గుర్తింపు పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని ఐక్యరాజ్యసమితి గాంధీజీ గారి అక్టోబర్ 2 జయంతిని అంతర్జాతీయ అహింస దినోత్సవం గా జరుపుకుంటున్నారు లాల్ బహదూర్ శాస్త్రి గారు స్వాతంత్ర సమరసితుడుగా స్వతంత్ర భారత రైల్వే శాఖ మంత్రిగా రెండవ ప్రధానిగా చేసిన సేవలు భారతీయుల గుండెల్లో చిరస్మయుడుగా నిలిచిపోయాడు.

## ప్రత్యేక ప్రజా గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





**ఆళ్లగడ్డ అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్**
ఈరోజు ఆళ్లగడ్డలోని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గం నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి వారి అర్జీలను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్నాను. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, ప్రతి ఒక్కరి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యంఎమ్మెల్యే తెలిపారు.

## సిరివెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్**
ఆళ్లగడ్డ తాలూకా సిరివెళ్ల పోలీస్ స్టేషన్‌లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీ సేవలను స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాల్లో గాంధీజీ చూపిన బాటను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ పాలన

**ఎస్వీ విజయ మనోహరి**

**సుపరిపాలన కోసం వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి**

**గాంధీ జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ మహిళా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నివాళులు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 2)**
గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో సుపరిపాలన అందించారని వైఎస్సార్‌సీపీ మహిళా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని కర్నూలులోని వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి ఆమె పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్వీ విజయ మనోహరి మాట్లాడుతూ మహాత్మాగాంధీజీ ఆశయాలకు అనుగుణంగా పేద ప్రజల సంక్షేమం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని పేర్కొన్నారు. నవరత్నాల పథకాలతో పాటు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశారని తెలిపారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇచ్చి పేద ప్రజలకు అండగా నిలిచారని ఆమె పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా సుమారు 1.60 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా రావాల్సిన అవసరం ఉందని ఎస్వీ విజయ మనోహరి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని బలోపేతం చేసి పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తురకపల్లిలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

**రూ.10 లక్షలతో పనులకు శ్రీకారం**




**గుత్తి, అక్టోబరు 2:(రిపబ్లిక్ న్యూస్ )**
గుత్తి మండలం తురకపల్లి గ్రామంలో పల్లె పండుగ3.0 కార్యక్రమంలో భాగంగా రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ శుక్రవారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. విజయ్‌భరత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. గ్రామస్థులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పల్లెల అభివృద్ధి కోసం పల్లె పండుగ3.0 ద్వారా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. తురకపల్లి గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులను మెరుగుపరచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి మరింత సహకరించాలని ప్రజలను కోరారు.

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి: వెంకట శివుడు యాదవ్**

రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పల్లె పండుగ3.0 ద్వారా గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతుల పనులను గుర్తించి చేపడుతున్నట్లు తెలిపారు. తురకపల్లిలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేయడం సంతోషంగా ఉందన్నారు.

ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామస్థులు తమ సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అభివృద్ధి పనుల నాణ్యతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, డిఈఈ జ్యోతి, అగ్రికల్చర్ వ్యవసాయ అధికారి మహమ్మద్ ముస్తాఫ్ ఖాన్, ఆర్ ఐ హనుమాన్ ప్రసాద్,పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్, మండలాధ్యక్షుడు లక్ష్మి రంగయ్య, శ్రీనివాసులు, రమేష్, రవితేజ నారాయణస్వామి, కోనంకి కృష్ణ,కె .విజయ్ భారత్ రెడ్డి,బి .దత్తాత్రేయ,కె .హనుమంత,రెడ్డి,బి .నాగిరెడ్డి,డి .హనుమంతరెడ్డి,కె .నాగేశ్వరరెడ్డి,బి .నారాయణ,ఎ .జయరాముడు,పి .జయపాలరెడ్డి,జి .హనుమాతరెడ్డి,పి .ప్రసాదరెడ్డి,బోయ శంకర్,ఎన్.లక్ష్మీనారాయణ,గోపాల్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోలార్ కోసం అదనంగా భూమి తీసుకోవద్దు.

# పిన్నాపురం ప్రజలకు అన్యాయం చేయవద్దు.

**గ్రామ ప్రజలందరికీ ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలి.**

**212 సర్వే నంబర్ లో సాగుఅనుభవంలో ఉన్న వారందరికీ పట్టాలు ఇవ్వాలి.**

**సోలార్ ద్వారా రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు వెంటనే విడుదల చేయాలి.**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.**




**పాణ్యం ప్రతినిధి అక్టోబర్ 02, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**మండలం పిన్నాపురం గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ. రాజశేఖర్, జిల్లా కార్యదర్శి టి. రామ చంద్రుడు, నాయకులు మండల నాయకులుప్రసాద్, కృష్ణ, రమేష్ తో కలిసి గ్రామ సభ అధికారులకు సమర్పించారు. ప్రధానంగా సోలార్ కోసం అదనంగా 94.34 ఎకరాల భూమిని ఇవ్వడం కోసం అధికార యంత్రాంగం ప్రతిపాదన పెట్టగా అందుకు రైతు సంఘం నాయకులు అభ్యంతరం తెలిపారు. ఇప్పటికే వేలాది ఎకరాలు సోలార్ కోసం తీసుకున్నారని, గ్రామ ప్రజల భవిష్యత్తు అవసరాల దృష్టిలోఉంచుకొని అదనంగా భూసేకరణ చేయటం అన్యాయమని, తమ సంఘంగా రైతులతో కలిసి ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని తెలుపుతూ అభ్యంతరంతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అలాగే 212 సర్వేనెంబర్ లో సుమారు వెయ్యికాల వరకు భూమిని పేదల సాగు చేసుకుంటూ అనుభవిస్తున్నారని, వారిని గతంలో గ్రామసభలో గుర్తించాలని, వారికి ఇప్పటివరకు సాగు పట్టాలు ఇవ్వలేదని అన్నారు. అలాగే సాగు అనుభవంలో ఉన్న చాలా మంది సోలార్లో భూములు కోల్పోతే డబ్బులు ఇస్తామని చెప్పిన కంపెనీలు డబ్బులు ఇవ్వలేదని, గ్రామ సభలో పేర్లు ప్రకటించిన అధికారులు కూడా ఇప్పటివరకు వారికి చెక్కులు మంజూరయ్యాయి అని చెప్పడం తప్ప డబ్బులు ఇవ్వడం లేదు .కావున గ్రామ సభలో పాల్గొన్న ప్రత్యేక అధికారులు మరియు జిల్లా మండల అధికారులందరూ వెంటనే జోక్యం చేసుకొని సోలార్ కు అదనంగాభూములు తీసుకోవడం మాన్పించాలని కోరారు. అలాగే 212 అనుభవంలో ఉన్న వారందరి పేరున వచ్చిన చెక్కులు వెంటనే పంపిణీ చేయాలని, ప్రభుత్వ భూములు అనుభవంలో ఉన్న వారందరికీ అసైన్మెంట్ చేసి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే సోలార్ కంపెనీకి అవసరమైన మొత్తం భూమిని ఇచ్చిన పిన్నాపురం గ్రామ ప్రజలందరికీ కంపెనీ వారే ఉచితంగా ఇండ్లకు అవసరమైన విద్యుత్తును సరఫరా చేయాలని, ప్రజలందరికీ ఉచితంగా మినరల్ వాటర్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సమర్పించారు. అందుకు స్పందించిన తాసిల్దారు, ఎండిఓ, రైతు సంఘం నాయకులు కోరినటువంటి సమస్యలన్నింటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే గ్రామంలో చదువుకున్న యువతీ యువకుల్ని గుర్తించి , కంపెనీ దృష్టికి తీసుకువెళ్లే ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామని, స్థానిక ఎమ్మెల్యే గారితో మాట్లాడి అసైన్మెంట్ ద్వారా పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, సోలార్ భూములు కోల్పోయిన వారందరికీ అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రమేష్, సుబ్బయ్య, రామాంజనేయులు, జి వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్,వీఆర్వో పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు

# దివ్యాంగుల స్వావలంబనకు ప్రభుత్వం అండ

**రిట్రోఫిటెడ్ త్రిచక్ర వాహనాలు అందజేసిన ఎమ్మెల్యే**





**శింగనమల సంక్షేమం, అక్టోబర్ 02,(రిపబ్లిక్ న్యూస్)**
దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో, స్వయం ఆధారంగా జీవించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా 10 రిట్రోఫిటెడ్ త్రిచక్ర వాహనాలను దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు. ఒక్కో వాహనం విలువ రూ.1.20 లక్షలు కాగా, మొత్తం రూ.12 లక్షల విలువైన వాహనాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఉద్యోగం, స్వయం ఉపాధి, విద్య, వైద్యం, వ్యాపార అవసరాల కోసం దివ్యాంగులు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేందుకు ఈ వాహనాలు దోహదపడతాయన్నారు. చలనశీలత పెరగడంతో పాటు స్వావలంబన, ఆత్మవిశ్వాసం, ఆర్థిక సాధికారతకు ఇవి తోడ్పడతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పింఛన్లు, సహాయక ఉపకరణాలు, విద్య, ఉపాధి అవకాశాలు, వైద్య సేవలు, యూడీఐడీ కార్డులు తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. వాహనాలు పొందిన వారు వాటిని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల అభివృద్ధి సమాజ అభివృద్ధికి, వారి సాధికారత రాష్ట్ర సాధికారతకు దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగం, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. వాహనాలు పొందిన దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు.

# స్వచ్ఛత్తా హీ సేవా 2026లో భాగంగా పారిశుద్ధ కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ







**ఆళ్లగడ్డ అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్**
సమాజంలో పరిశుభ్రతను కాపాడుతూ, నిత్యం శ్రమిస్తున్న మన సఫాయి మిత్రుల సేవలు ఎంతో వెలకట్టలేనివి. 'స్వచ్ఛతా హీ సేవా 2026' కార్యక్రమంలో భాగంగా నేడు ఆళ్లగడ్డ పురపాలక సంఘం ఆధ్వర్యంలో సఫాయి మిత్రుల భద్రత మరియు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి గౌరవించడం జరిగింది. సఫాయి మిత్రుల భద్రతకు భరోసా కల్పిస్తూ, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలవడమే మన ప్రభుత్వ లక్ష్యం. పరిశుభ్రమైన ఆళ్లగడ్డ నిర్మాణంలో కీలకభూమిక పోషిస్తున్న ప్రతి ఒక్క పారిశుద్ధ్య కార్మికునికి హృదయపూర్వక అభినందనలు.తెలియజేసారు.

# మానవత్వం చాటుకున్న డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ వైజాగ్ కు వెళ్లి పెన్షన్ అందజేత






**ఆళ్లగడ్డ అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్**
అనారోగ్యం, మతిస్థిమితం సరిగా లేక విశాఖపట్నంలో చికిత్స పొందుతున్న ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన బత్తుల నరసింహుడు అనే పెన్షనర్ కు ఆళ్లగడ్డ మున్సిపాలిటీ స్వర్ణ వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ శివ కుమార్ ఆచారి 720 కిలోమీటర్ల దూరంలో ఉన్న వైజాగ్ కు ట్రైన్ లో వెళ్లి మూడు నెలల పెన్షన్18 వేల రూ. పెన్షన్ను అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. నిబంధనల ప్రకారం వరుసగా 3 నెలలు పెన్షన్ పొందక పోతే పెన్షన్ రద్దు చేస్తారు. దీనితో సెక్రటరీ శివకుమార్ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వైజాగ్ కు వెళ్లి బాధితునికి పెన్షన్ అందజేశారు. సెక్రటరీ శివకుమార్ ను గ్రామస్తులు ప్రశంసలతో ముంచెత్తారు.

# సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన భార్గవ్ రామ్ నాయుడు



**ఆళ్లగడ్డ అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్**సీఎం సహాయక నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సీఎం నారా చంద్రబాబునాయుడు.ఆళ్లగడ్డ తాలూకాకు సంబందించిన బాధిత కుటుంబాలకు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన ఆళ్లగడ్డ టీడీపీ సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ నాయుడు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు ,సీఎం నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేసారు.

# దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ

**-మండల కన్వీనర్ కొండా పురుషోత్తం**






**చిప్పగిరి, అక్టోబర్, 2,( రిపబ్లిక్ న్యూస్)**
దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి మాత్మ గాంధీ అని చిప్పగిరి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కొండా పురుషోత్తం శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా కుందన గుర్తి గ్రామంలో గాంధీజీకి నివాళులు అర్పించారు, గాంధీజీ కలలుగన్న సమానత్వం గ్రామ స్వరాజ్యం స్వాహాలంబన, స్వచ్ఛత, సాధించి ఆ మహాత్ముని ఆశయాల సహకారానికి కృషి చేద్దామని, ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాలు మేరకు మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సేవా మోద ఏక్ దాన్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ హరిబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ మేఘనాథ్, స్టోర్ డీలర్ ఆంజనేయులు, ఎర్రిస్వామి, తిమ్మన్న, ఈరన్న, నారాయణ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నగరడోన గ్రామంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ





**చిప్పగిరి, అక్టోబర్, 2,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం నగరడోన గ్రామంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు విఆర్వో మల్లికార్జున ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు పంపిణీ చేశారు, వీఆర్వో మల్లికార్జున మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో భాగంగా సరిహద్దులు సర్వే నంబర్లు సులభంగా తెలుసుకోవడానికి పాస్ పుస్తకంలో క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేశారని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్వేయర్ అశ్విని, పంచాయతీ సెక్రెటరీ సిసింద్రీ, తలారులు సుంకన్న, ఈరన్న, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ని తక్షణమే బర్తరఫ్ చేయాలి

## ఐక్య పార్టీల డిమాండ్.- మహాత్మా మళ్లీ పుట్టండి రాజ్యాంగాన్ని కాపాడండి.







**రైల్వే కోడూరు అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్.**
భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలోతొక్కి దేశములోని అన్ని రాష్ట్రాలలో దొడ్డి దారిన బిజెపి శక్తిని పెంచుకునేందుకు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజ్యాంగానికి తూట్లు పొడిచి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ద్వారా న్యాయానికి కళ్ళు లేవని నిరూపిస్తూ ఓట్ల దోపిడీ దాష్టికానికి,దుర్మార్గానికి,దుశ్చర్యకు పాల్పడుతూ ప్రజల ఓటుహక్కుని కాలరాస్తుందని, రాజ్యాంగాన్ని అవమానిస్తుందని ఇది బిజెపి కుటిల రాజకీయ అవినీతికి,అక్రమానికి అద్దం పడుతుందని, బిజెపి యేతర పార్టీలైన సిపిఐ,సిపిఎం,వైసీపీ, కాంగ్రెస్,మోదలగు పార్టీలు, ముక్తా కంఠంతో ఒకే నిదానదంతో, కూటమి పార్టీలకు వంత పాడుతూ దొడ్డిదారిన వారికి బంట్రోతుల పనిచేస్తున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ని బర్తరఫ్ చేయాలని శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రైల్వే కోడూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతిచిన్నయ్య ఆధ్వర్యంలో టోల్గేట్ దగ్గర మహాత్మా గాంధీ కి పూలమాలవేసి అక్కడ నిరసన తెలియజేసి అక్కడి నుండి ర్యాలీగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి మహానుభావుడు రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలవేసి, మహానుభావా 'మళ్లీ పుట్టండి' రాజ్యాంగాన్ని కాపాడండి'అంటూ అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు నిరసన తెలిపారు,

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ సిహెచ్ చంద్రశేఖర్. సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి గోసాల దేవి. వైఎస్ఆర్సిపి రైల్వే కోడూరు పట్టణ కార్యదర్శి నాగేంద్ర.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కదిరి గాండ్ల శాంతయ్య. సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు దాసరి జయచంద్ర. సిపిఎం పార్టీ చిట్వేల్ మండల కన్వీనర్ పందికాళ్ళ మణి ర్యాలీలో పాల్గొన్నారు, సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన రాజ్యాంగబద్ధ సంస్థ ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం ఉండేలా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఆ ఎన్నికల కమిషన్ పై ఉందని అన్నారు.

అయితే రాజ్యాంగబద్ధక ఎన్నికల స్ఫూర్తికి విరుద్ధంగా దొడ్డిదారిన కూటమికి అనుకూలంగా ఎన్నికల ప్రక్రియలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని వారు పేర్కొన్నారు. బీజేపీకి అనుకూలంగా ఓట్ల చోరీకి పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తక్షణమే బర్తరఫ్ చేసి పదవి నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకతపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కలిగే విధంగా సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ, డిమాండ్ చేశారు,ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని, ఆ రాజ్యాంగ హక్కును కాపాడటం ఎన్నికల సంఘం ప్రధాన బాధ్యత అని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై వచ్చిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం స్పష్టమైన నిజాయితీ,వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పక్షపాత వైఖరి తప్పనిసరిగా ఉండాలని వారు స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రజాస్వామ్యం బ్రతకాలంటే. ప్రజల అందరికి ఓటు హక్కును కాల్పించాలని, ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలంటే వెంటనే బిజెపికి అనుకూలంగా ఓట్ల చోరీకి పాల్పడుతున్న షిఫ్ ఎలక్షన్ కమిషనర్ ను తొలగించి రాజ్యాంగాన్ని కాపాడాలని అన్నారు అలా బర్తరఫ్ చెయ్యని పక్షంలో భారీ ఎత్తున రాష్ట్ర పిలుపులో భాగంగా వామ పక్షాలు,పార్టీలు అన్ని ఏకమై ఎన్నికల కమిషనర్ ను తొలగించేంతవరకు ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా చేపడతామని బిజెపి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిల పక్ష పార్టీ నాయకులు దార్ల రాజశేఖర్, ఎం గంగాధర్,చింతలపూరి నాగమ్మ,

ఎం జయరామయ్య, కె గోపాల్,కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు మండల అధ్యక్షులు సయ్యద్,సింగమాల రమేష్, ఓబిలి పెంచలయ్య,శంకరయ్య అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నాయకుల పోరాటం -గని మూసివేత పై కార్మికుల్లో ఆరాటం

## మూసివేత ఆగేనా?కార్మికుల ఆరాటం ఆగేనా ?.

**రైల్వేకోడూరు అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్.**
ప్రపంచ పటంలో ఓబులవారిపల్లె మండలం మంగంపేట ముగ్గురాయి గని ఒక ప్రత్యేక స్థానం సంతరించుకుంది, రాజకీయ నాయకుల స్వలాభపేక్ష స్వార్థం, అధికారుల స్వలాభపేక్ష స్వార్థమో గాని మంగంపేట ఏపీఎండిసి సంస్థ మరో రెండేళ్లలో మూసివేత పై వస్తున్నా వార్తలపై కార్మిక నాయకుల పోరాటాలు ఉధృతం కాబోతున్న తరుణంలో గనినే నమ్ముకుని దశాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న కార్మికుల భవిష్యత్తు అంధకారపు ఆరాటముగా మారుతుండేమోనని మా జీవితాలు మా పిల్లల భవిష్యత్తు చీకటిగా మారుతుందేమోనని ఏపీఎండిసి గనిని నమ్ముకున్న గని కార్మికులు ఆవేదన చెందుతున్నారు, సంస్థ అభివృద్ధి కోసం, మా భవిష్యత్తు కోసం, నిరంతరం పనిచేస్తున్నామని, పరోక్షంగా వేలమంది నమ్ముకుని ఉన్నారని,ఏపీఎండిసి గని బ్లాస్టింగ్ దెబ్బలకు తట్టుకోలేక ఇల్లు వాకిళ్లు సర్వం కోల్పోయి సరైన ఆధారం లేక ఏ ప్రభుత్వం వచ్చినా మాటలతూటాలే తప్ప మా కన్నీరు తుడిచి మా జీవితాల్లో వెలుగు నింపే వారు కనుచూపుమేరలో కనిపించడం లేదని తీవ్ర నిరాశతో ఎవరో ఒకరు రాకపోతారా మా జీవితాల్లో వెలుగు నింపకపోతారా అని ఎదురుచూస్తున్నామన్నారు, గని భవిష్యత్తు అంధకారంలో పడిందన్న పుకారు షికారులు కొడుతున్న తరుణంలో గనినే నమ్ముకొని జీవిస్తున్న కార్మికులు, స్థానిక ప్రజల ఆందోళన చేసే దిశగా వెలుతున్నామని , గనిలో మిగిలి ఉన్న ఖనిజనిక్షేపాలను మరో రెండేళ్లలో విక్రయించి, గని కార్యకలాపాలను మూసివేసే దిశగా ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయని ప్రచారం తీవ్ర రూపం దాల్చడంతో సంస్థను నమ్ముకొని ఉన్న వేలాదిమంది స్థానిక ప్రజల్లో,



కార్మికుల్లో ఆందోళన నెలకొంది, గనిలో మిగిలి ఉన్న లక్షల టన్నుల కనిజనిక్షేపాలను వెలికి తీసి విక్రయించేందుకు రెండేళ్ల కాల పరిమితితో టెండర్ల ప్రక్రియ చేపట్టే చర్యలు ఊపందుకున్నట్లు సమాచారం రావడం, రెండేళ్ల అనంతరం సంస్థ పూర్తిగా మూసివేసే దిశగా చర్యలు తీసుకోనున్నారనే సమాచారం తెలియడంతో సంస్థను నమ్ముకుని ఉన్న కార్మికుల్లో తీవ్ర ఆందోళన కలవరపెడుతోంది, మంగంపేట బెరైటీస్ గని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అధిక మొత్తంలో ఏటా కోట్ల రూపాయల ఆదాయం సమకూర్తోందని ఈ సంస్థను నమ్ముకుని ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మంది జీవనం సాగిస్తున్నారని, దశాబ్దాల చరిత్ర కలిగిన మంగంపేట ఏపీఎండిసి సంస్థ మూసివేసే దిశగా స్వార్థంతో నాయకులు పరుగులు తీస్తున్నారని కార్మిక నాయకులు, కార్మికులు, తీవ్ర విమర్శలు చేస్తున్నారు, ఏపీఎండిసి ముగ్గురాయి సంస్థ మూతపడితే నష్టపోయేది కార్మికులే కాకుండా ముగ్గురాయిని నమ్ముకుని వందల సంఖ్యలో పల్వొరైజింగ్ మిల్లుల యజమానులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని,వాటి ఆధారంగా నడిచే రవాణా వ్యవస్థ,ఆ మిల్లులలో పనిచేసే కార్మికులు చిన్నచిన్న



వ్యాపారస్తులు ఎంతోమంది తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కార్మిక నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఏపీఎండీసీ సంస్థ ప్రత్యక్ష పరోక్ష స్థానిక ప్రజల మనుగడను రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి పల్వొరైజింగ్ యజమానులు, వాటిని నమ్ముకున్న రవాణా కార్మికుల భవిష్యత్తు దృష్ట్యా మంచి నిర్ణయం తీసుకోవాలని కార్మిక నాయకులు,కార్మికులు, స్థానిక ప్రజలు మిల్లుల యజమానులు కోరుతున్నారు, మిగిలి ఉన్న ఖనిజనిక్షేపాలను త్వరితగతిన వెలికి తీసి సంస్థను మూసివేసే దిశగా చర్యలు తీసుకొనే బదులు, మిగిలి ఉన్న ఖనిజాన్ని దశలవారీగా వెలికి తీయ్యడం వల్ల సంస్థను నమ్ముకుని ప్రత్యక్షంగా పరోక్షంగా ఉన్న కార్మికుల సంస్థను నమ్ముకుని ఉన్న మిల్లుల యజమానుల వాటిని నమ్ముకున్న రవాణా కార్మికుల భవిష్యత్తు దృష్ట్యా మైనింగ్ కార్యక్రమాలను కొనసాగించే చర్యలను పరిశీలించాలని సంబంధిత శాఖ అధికారులను,రాష్ట్ర ప్రభుత్వాన్ని, మిల్లుల యజమానులు,కార్మికుల నాయకులు, కార్మికులు కోరుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎండిసి సంస్థ మనుగడ భవిష్యత్తు పై స్పష్టత కూడా ఇవ్వాలని వారు కోరుతున్నారు.

# మంగంపేట ఏపీఎండిసి బరైటీస్ నిల్వల పరిశీలనకై సాంకేతిక కమిటీ నియామకం.

## వారంలో నివేదిక సమర్పించాలని ప్రభుత్వఆదేశాలు.






**రైల్వే కోడూరు అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీఎండిసి బరైటీస్ గనుల్లో నిల్వలు ఉన్న ఖనిజాలను గ్రేడ్‌ల వారీగా స్టాక్‌ను పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంబంధిత శాఖ సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో పరిశ్రమలు, వాణిజ్య శాఖ అక్టోబర్ 1న జీఓ ఆర్టీ నంబర్ 207ను జారీ చేసింది.గనులు, భూగర్భశాఖకు చెందిన సీనియర్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ, ఏపీఎండీసీ అధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో జాయింట్ డైరెక్టర్ టి. రాజశేఖర్, తిరుపతి గనులు, భూగర్భశాఖ అధికారి ఎం. బాలాజీ నాయక్, ఏపీఎండీసీ వైస్ ప్రెసిడెంట్ (మినరల్స్) సుధాన్షు పట్నీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్. కేదారనాథ రెడ్డి సభ్యులుగా ఉన్నారు,మంగంపేట గనుల్లోని ముగ్గురాయిని గ్రేడ్ ఏ, గ్రేడ్ బి, గ్రేడ్ సీడీడబ్ల్యూ నిల్వలను భౌగోళిక, ఉత్పత్తి రికార్డుల ఆధారంగా అంచనా వేయడంతో పాటు, వివిధ ప్రాంతాల్లో ఉన్న నిల్వలను ప్రత్యక్షంగా పరిశీలించి నిర్ధారించనున్నారు. ఖనిజాల వర్గీకరణ, నమూనాల పరీక్షలు, స్టాక్ కొలతలు, ఉత్పత్తి, విక్రయాలు, రవాణా రికార్డులను కూడా తనిఖీ చేయనున్నారు.ఖనిజ నిల్వల వివరాల్లో కచ్చితత్వం, పారదర్శకత పెంచడంతో పాటు పర్యవేక్షణ, లెక్కల సరిచూడటం, నివేదికల వ్యవస్థను బలోపేతం చేసే చర్యలను కమిటీ సిఫార్సు చేయనుంది. కమిటీ ఏర్పాటు చేసిన తేదీ నుంచి ఏడు రోజుల్లోగా సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# వెంకటరామిరెడ్డిని కలిసిన గంట నరహరి

## స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ



**గుంతకల్, అక్టోబర్ 2: (రిపబ్లిక్ న్యూస్ )**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంట నరహరి మర్యాదపూర్వకంగా కలిశారు. గుంతకల్లులోని వెంకటరామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా గంట నరహరిని వెంకటరామిరెడ్డి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడం, నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగడంపై చర్చించినట్లు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు సమాచారం. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన అంకిపల్లి శివకుమార్.



**రైల్వే కోడూరు అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం వైకోట గ్రామవాసికి సామాజిక సేవా రంగంలో విశేష సేవలు అందిస్తున్న అంకిపల్లి శివకుమార్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు, సామాజిక రంగంలో మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ అంకిపల్లి శివ కుమార్కు ఈ అరుదైన గౌరవం లభించింది.న్యూఢిల్లీలో సెప్టెంబర్ 30న నిర్వహించిన హానరరీ అవార్డ్ శిరోమణి కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురు ప్రముఖులకు ఈ సత్కారం లభించినది,ఈ నేపథ్యంలో సోషల్ వర్క్ విభాగంలో అంకిపల్లి శివ కుమార్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి యూనివర్సల్ హానరరీ అవార్డ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారు,ఈ సందర్భంగా అంకిపల్లి శివ కుమార్ మాట్లాడుతూ, తన సామాజిక సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను అందించిన యూనివర్సల్ హానరరీ అవార్డ్ కౌన్సిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు,ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా మానవ హక్కుల పరిరక్షణతో పాటు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు దగ్గరగ సేవ చేస్తానని తెలిపారు,ఈ సందర్భంగా పలువురు మానవ హక్కుల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, అంకిపల్లి శివ కుమార్ ని అభినందించారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర లక్ష్యం సాధ్యం

## పరిశుభ్రతను జీవన విధానంగా మార్చుకోవాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 2)**
ప్రజలు పరిశుభ్రతను తమ జీవన విధానంలో భాగంగా చేసుకుని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర లక్ష్యం సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అన్నారు.
జిల్లా స్థాయి స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదాన కార్యక్రమం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఈ ఏడాది కర్నూలు జిల్లాకు ఐదు అవార్డులు లభించడం అభినందనీయమన్నారు. అయితే దీనితో సంతృప్తి చెందకుండా వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రస్థాయిలో 10కి పైగా అవార్డులు సాధించేలా సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.
స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నీటి భద్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం, మొక్కలు నాటడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు.
ప్రస్తుతం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'లో భాగంగా నాలుగు వారాలపాటు విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్కెట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రజా మరుగుదొడ్లు, చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకంగా శుభ్రం చేస్తున్నామన్నారు. రోజుకు 100 కిలోలకు పైగా వ్యర్థాలను ఉత్పత్తి చేసే బల్క్ వేస్ట్ జనరేటర్లను గుర్తించి, అక్కడే



వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెసింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.
'స్వచ్ఛతా హీ సేవా'లో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను జిల్లాలోనూ విస్తృతంగా చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన లెగసీ వేస్ట్‌ను దశలవారీగా తొలగిస్తున్నామన్నారు. జిల్లాలో ఇంకా సుమారు నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ తొలగించాల్సి ఉందని, డిసెంబర్ నాటికి లేదా గరిష్ఠంగా వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేసేలా లక్ష్యాలు నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు.
ప్రస్తుతంలో ఉత్పత్తి అవుతున్న వ్యర్థాల నిర్వహణ కోసం ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీస్, 15 మెగావాట్ల సామర్థ్యంతో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే 'వేస్ట్ టు వెల్త్' ప్లాంట్, సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇంటి వద్ద వ్యర్థాల సేకరణ నుంచి రీసైక్లింగ్, ప్రాసెసింగ్ వరకు ఎండ్ టు



ఎండ్ వ్యర్థ నిర్వహణ వ్యవస్థను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు.
ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా ప్రజల భాగస్వామ్యం, ప్రవర్తనలో మార్పు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు పూర్తిస్థాయిలో విజయవంతం కావని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలు, వీధులు, బహిరంగ ప్రదేశాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.
ప్లాస్టిక్ వినియోగం, కాలుష్యం వల్ల పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆస్తులతో పాటు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు పర్యాటక అభివృద్ధికి కూడా దోహదపడతాయని తెలిపారు. హంద్రీ నదిలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే కేసీ కెనాల్ పరిధిలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టామని, శుద్ధవాగును కూడా శు



భ్రపరిచేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.
ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన కర్నూలు
పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే కర్నూలు నగరాన్ని మరింత పరిశు భ్రంగా తీర్చిదిద్దగలమన్నారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన, భాగస్వామ్యం పెరుగుతోందన్నారు.
రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో కర్నూలు జిల్లాకు ఐదు అవార్డులు రావడం సంతోషకరమన్నారు. నగర విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బందిని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని, సిబ్బంది సంఖ్య పెంచడం ద్వారా సమస్యను అధిగమించవచ్చని పేర్కొన్నారు.
చెత్త సేకరణ కోసం 93 క్లాప్ ఆటోలు అందుబాటులోకి రావడంతో గతంలో ఎదురైన ఇబ్బందులు కొంతవరకు తగ్గాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రులకు పెద్ద సంఖ్యలో రోగులు, వారి సహాయకులు వస్తుండటంతో అక్కడ ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.
పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంలో ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నగరంలో మొక్కలు నాటేందుకు కమిషనర్ ఆధ్వర్యంలో మొక్కలను అందుబాటులో ఉంచి, ఇళ్ల వద్ద నాటుకునే వారికి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రజలు తీసుకోవాలని కోరారు.
కర్నూలు నగర నడిబొడ్డున ఉన్న హంద్రీ నదిలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, ఇతర వ్యర్థాల వల్ల ప్రజలకు, పర్యావరణానికి ఇబ్బందులు కలగకుండా విస్తృతంగా శు భ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు.

### 64 మందికి స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర అవార్డులు

అనంతరం కర్నూలు జిల్లాలో పారిశుద్ధ్యం, స్వచ్ఛత, పరిశు భ్రత నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వివిధ విభాగాలు, సంస్థలు, వ్యక్తులకు జిల్లా స్థాయిలో 64 స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర అవార్డులను కలెక్టర్ డా. ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అందజేశారు.
కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రావు, డీఈఓ సుధాకర్, ఆర్ఐఓ లాలప్ప, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, ఐసీడీఎస్ పీడీ విజయ, మెప్మా పీడీ శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, అదనపు డీఎంహెచ్ఓ డా. భాస్కర్‌రాజు తదితరులు పాల్గొన్నారు

# క్వారీలు కబ్జా





**అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 2 (రిపబ్లిక్ న్యూస్):** క్వారీలు నిర్వహించేందుకు కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టి, ఏళ్ల తరబడి పోరాడుతున్న తమ హక్కులను కొందరు వ్యక్తులు అక్రమ మార్గాల్లో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని గోరంట్ల మండలం గంగంపల్లి పరిధిలోని రామస్కంద ఎక్స్‌పోర్ట్స్ నిర్వాహకులు రంగా, లక్ష్మీదేవి, ప్రసన్న కుమార్ మండిపడ్డారు. భూమి, క్వారీ లీజులకు సంబంధించిన రికార్డులను తారుమారు చేసి తమ హక్కులను ఇతరులకు కట్టబెట్టేందుకు, రెవెన్యూ, మైనింగ్ శాఖ లోని కొందరి పన్నాగం పన్నుతున్నారన్నారు. ఈ వ్యవహారంపై మైన్స్ అండ్ జియాలజీ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం నిర్వహించారు.

### గ్రానైట్ ఫ్యాక్టరీని సైతం కబ్జా చేసేందుకు ప్రయత్నాలు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామస్కంద ఎక్స్‌పోర్ట్స్‌కు సంబంధించి 2009లో గ్రాంట్

### హక్కులు ఒకరివి.. లీజులు మరొకరికి -రికార్డుల తారుమారు
### కోర్టు ఆదేశాలను తుంగలోకి తొక్కిన వైనం -మీడియా సమావేశంలో క్వారీ నిర్వాహకులు ఆవేదన
### న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తాం

మంజూరైందని, సుమారు 25 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. సర్వే నంబర్లు 50, 29కు సంబంధించిన భూమిలో క్వారీ నిర్వహణకు ఒప్పందాలు చేసుకుని రూ.20 లక్షల వరకు అడ్వాన్స్ చెల్లించామని పేర్కొన్నారు. అనంతరం 2017లో రూ.10 లక్షలు చెల్లించి క్వారీని లీజుకు తీసుకున్నామని, ఒక మీటర్‌కు రూ.వెయ్యి చొప్పున చెల్లించేలా ఒప్పందం ఉన్నట్లు చెప్పారు. 2014 నుంచి 2029 వరకు లీజు హక్కులు ఉన్నప్పటికీ తమను పక్కనపెట్టి ఇతరులకు క్వారీ హక్కులు బదలాయించే ప్రయత్నాలు జరిగాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తమకు చెందిన గ్రానైట్ ఫ్యాక్టరీని సైతం కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అయితే రెవెన్యూ శాఖలోని ఓ ఆర్ఐ తమకు సంబంధించిన సుమారు 90 మీటర్ల భూమిని అక్రమంగా బదలాయించారని, అనంతరం తమ క్వారీ హక్కులను వై.ఎస్.రాహుల్‌రెడ్డి, బూచుపల్లి జ్యోతిశ్వర్‌రెడ్డి, బుద్ధినేని రోహన్, బి.లక్ష్మీనారాయణ తదితరుల కలిసి తమను చంపుతామంటూ బెదిరిస్తున్నారని వాపోయారు.

### రికార్డులను పరిశీలించి తమకు న్యాయం చేయాలి

అక్రమంగా తమ క్వారీలను స్వాధీనపరచుకొని కోట్లాది రూపాయల విలువ చేసే గ్రానైట్ లను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకునేందుకు తమను మట్టు పెట్టడానికైనా వెనకాడరని, ఇంత ఒక ముందు తమపై దాడి జరిగిందని వాపోయారు. అందులో భాగంగా తమకు లీజుకు ఇచ్చిన బాలసుబ్రమణ్యం తో అగ్రిమెంట్ చేసుకున్నప్పటికీ కూడా అగ్రవర్ణాలు తమను వేధింపులు గురిచేస్తున్నారని వాటిపై సమగ్ర విచారణ జరిపి రికార్డులను పరిశీలించి తమకు న్యాయం చేయాలన్నారు అయితే హక్కుల వివాదంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్ పొందినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాలను సంబంధితులకు అందించినప్పటికీ క్వారీ వద్దకు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి సంతకాలు చేయడం, ఫోర్జరీ రిటర్న్ స్టేట్‌మెంట్లు దాఖలు చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయన్నారు. కోర్టు ఆదేశాలు అమల్లో ఉండగానే ఇలాంటి చర్యలు ఎలా జరుగుతున్నాయో అధికారులు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.
గత ప్రభుత్వ హయాంలో భూ, మైనింగ్ వ్యవహారాల్లో అక్రమాలు భారీగా జరిగాయన్నారు. తమకు సంబంధించిన పత్రాలు, 25 ఎకరాల భూమికి సంబంధించిన సాటిలైట్ స్కెచ్‌ను మీడియా ఎదుట ప్రదర్శించారు. తమకు సంబంధించిన భూమిని కొందరు వ్యక్తులు ఇతర రైతులకు విక్రయించారని, రాజకీయ నాయకుల పేర్లు ఉపయోగించుకుంటూ రెండు క్వారీలను తమకు దక్కకుండా చేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారన్నారు.రాజకీయ అండదండలు లేకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు క్వారీలు నిర్వహించకూడదా? అని వారు ప్రశ్నించారు. 14 ఏళ్లుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి చివరకు బజారున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీలు, భూములు, లీజు హక్కులు, రెవెన్యూ రికార్డులను నిష్పక్షపాతంగా పరిశీలించి తమకు న్యాయం చేయాలన్నారు.న్యాయవాది హరిప్రసాద్ మాట్లాడుతూ రంగా, వెంకటలక్ష్మి, ప్రసన్నకుమార్‌లకు ఉన్న చట్టబద్ధ హక్కులు పరిరక్షించే వరకు న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## ఉరేసుకొని అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**చౌడేపల్లి ప్రతినిధి అక్టోబర్ 02 రిపబ్లిక్ న్యూస్** ఉరేసుకుని అనుమానాస్పద పరిస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది మండలంలోని చారాల కురపల్లికి చెందిన అలీ ఖాన్ 42 కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు ఈ క్రమంలో గురువారం రాత్రి పెళ్లికనే దాచేపల్లి కి వెళ్లి తర్వాత ఇంటికి చేరుకున్నాడు ఉదయాన్నే గ్రామానికి సమీపంలోని చింత చెట్టుకు ఉరేసుకొని అనుమానాస్పద స్థితిలో పడున్నాడు స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు తరలివచ్చి సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పెనుకొండమడకశిర రోడ్డుకు వెలుగుల హంగు
### రూ.25 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో సెంట్రల్ లైటింగ్..
### పనులు ప్రారంభించిన మంత్రి సవిత



**పెనుకొండ సంక్షేమం, అక్టోబరు 2 (రిపబ్లిక్ న్యూస్):** పెనుకొండ పట్టణంలో రహదారుల అభివృద్ధి జరగనుంది. పట్టణంలోని మడకశిర రోడ్డులో రూ.25 లక్షల కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధులతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులను రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళిశాఖల మంత్రి సవిత శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాత్రివేళల్లో వాహనదారులు, పాదచారులకు మెరుగైన వెలుతురు అందించడంతో పాటు రహదారి సుందరీకరణకు ఈ లైటింగ్ దోహదపడనుంది.పట్టణంలో పెరుగుతున్న రాకపోకలకు అనుగుణంగా ప్రధాన రహదారుల్లో మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పట్టణాన్ని మరింత సుందరంగా, ఆధునికంగా తీర్చిదిద్దే దిశగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో మడకశిర రోడ్డుకు కొత్త రూపు రానుంది. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులకు వెలుతురు సదుపాయం అందుబాటులోకి రానుంది. ఈ పనులకు సి ఎస్ ఆర్ నిధులు సమకూర్చేందుకు సహకరించిన లక్కిరెడ్డి రాజేష్‌ను మంత్రి సవిత అభినందించారు.పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో గతంలోనూ సుమారు రూ.కోటి వ్యయంతో పలు సెంట్రల్ లైటింగ్ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తాజాగా మడకశిర రోడ్డులో చేపట్టిన పనులతో ప్రధాన రహదారుల్లో లైటింగ్ సదుపాయాలు మరింత విస్తరించనున్నాయి. ఏర్పాటు చేసిన లైట్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాందేయవాదం... బ్రాందీకి నినాదం.
### మహాత్మా ఆత్మ శాంతికి విఘుతం..!. విచ్చల విడిగా మద్యం విక్రయాలు.
### మహాత్మ ఏది నీ ఆత్మకు శాంతి.



**రైల్వే కోడూరు అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్.** అక్టోబర్ 2 మహాత్మా గాంధీజయంతి, ఈరోజును జాతీయ మద్యపాన నిషేధ దినంగ దేశం జరుపుకుంటుంది, ఈ నేపథ్యంలో అహింస వాది అయిన మహాత్మా గాంధీ ఆత్మకు శాంతి కరువైనట్లే కనబడుతుంది,గాందేయా వాదానికి మద్యం ప్రియులు సేవించే బ్రాందీనే మద్యం ప్రియులు సేవించే బ్రాందీనే గాందేయ వాదానికె నినాదంగా మారినట్లుంది,అక్టోబర్ రెండున మహాత్మా గాంధీ పుట్టిన రోజు ఆ దినం అందరికి ఎంతో పవిత్ర మైన రోజు, ఆ రోజు ను ప్రజల కంటే ప్రభుత్వఅధికారులు ఎంతో క్రమశిక్షణ పాటించి ఎలాంటి దుచర్యలకు ప్రజలు పాల్పడకుండా, మద్యం, మాంస విక్రయాలను నిలిపి వేసి మహాత్మ ఆత్మ కు ఎంతో శాంతిని కల్గించాల్సిన బాధ్యత ప్రభుత్వఅధికారుల పైన ఉంది,వాటి పట్ల చర్యలు తీసుకోవాల్సిన ప్రత్యేక మైన శాఖ నిర్లక్ష్యం వహించడంతో మహాత్మ శాంతికి వీడని విఘాతమే కల్గినట్లయిందని,పేరుకు మాత్రం మద్యం షాపులు సీజ్ చేసి బెల్ట్ షాపులకు మధ్యాన్ని విరివిగా తరలించి షాపుల ఓనర్లఆదాయానికి సహకరించి మహాత్మ ఆత్మకు శాంతి లేకుండా చేశారంటే ఆ శాఖ అధికారుల తీరు ఆశ్చర్యం ను కల్గిస్తున్నాయని ప్రజా సంఘాలు ఆవేదన చెందుతూ అధికారులపై ఆరోపణలు చేశారు, ఓబులవారిపల్లి మండలంలో ఇంత దారుణంగా గాంధీ వాదానికి బ్రాంది నినాదంగా పుట్టిన రోజు మారిం దంటే చర్యలు తీసుకోవాల్సిన ఆ శాఖ ఈ ఒక్కరోజు మద్యాన్ని అదుపు చేయలేక పోవడం మహాత్మా ఆత్మకు శాంతి కల్గించ లేక పోయి విచ్చల విడిగా మద్యంకు అవకాశం ఇచ్చారంటే ఇంతకంటే దారుణం ఏముంది, మద్యం షాపులు మూసి బెల్ట్ షాపులకు దారులు చూపి, జాతీయ మద్య నిషేధ రోజును తుంగలో తొక్కారని దీనిని పై స్థాయి అధికారులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరారు.

## గాంధీ, శాస్త్రి ఆశయాలు స్ఫూర్తిగా ప్రజలకు సేవలందిద్దాం
### అహింస, దేశసేవ, నిరాడంబరతను ఆచరణలో పెట్టాలి : అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 2)** జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా పోలీసు సిబ్బందికి సూచించారు.గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో వారి చిత్రపటాలకు హుస్సేన్ పీరా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హుస్సేన్ పీరా మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ బోధించిన అహింసా సిద్ధాంతాలు, సత్యనిష్ఠ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి దేశసేవ, నిరాడంబరత ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. వారి ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజల భద్రత, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ పూల రామకృష్ణ, ఆర్ఐ నారాయణ, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేతలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి
### చేనేత కులాల ఐక్యవేదిక డిమాండ్





**అనంతపురం సంక్షేమం, అక్టోబరు 02,(రిపబ్లిక్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో చేనేత కులాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని చేనేత కులాల ఐక్యవేదిక నాయకులు కోరారు. కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులుగా పోటీ చేసేందుకు అర్హులైన చేనేత నాయకులకు అవకాశాలు కల్పించాలని, రాజకీయ పార్టీల తరఫున 'బి-ఫారం'లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.
అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐక్యవేదిక అధ్యక్షుడు లింగం ఆదినారాయణ,గౌరవ అధ్యక్షుడు బండి శ్రీనివాసులు,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల మారుతి గోవింద ప్రసాద్,ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు, అధ్యక్షులు మహాదేవ్ ప్రసాద్, ప్రధాన సలహాదారులు కృష్ణమూర్తి, బండి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు జొన్న నాగభూషణం, నిమ్మల సదాశివన్, డాక్టర్ వీరభద్రయ్య, లింగం ఆదినారాయణ, సహాయ కార్యదర్శి చిల్లాలే కృష్ణమోహన్, కార్యవర్గ సభ్యులు బండరాజప్ప తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో 20 వేల నుంచి 25 వేల వరకు చేనేత వర్గానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల్లో తమ వర్గానికి తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని, రాజకీయంగా చైతన్యాన్ని ప్రదర్శిస్తున్న చేనేత వర్గాన్ని అన్ని పార్టీలు గుర్తించి, అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ వర్గానికి ప్రాధాన్యం ఇచ్చిన పార్టీలకు చేనేత ప్రజలు కృతజ్ఞతగా ఉంటారని పేర్కొన్నారు.చేనేత కులాలకు చెందిన కుటుంబాలు 75 వేలకు పైగా ఉన్నాయని, చేనేత ఓటర్లు 1.50 లక్షలకు పైగా ఉంటారని పేర్కొన్నారు. ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ రాజకీయ ప్రాతినిధ్యం తగిన స్థాయిలో లేదన్నారు. సామాన్య వర్గాలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులను తమ డిమాండ్‌ను పరిశీలించాలని కోరుతున్నట్లు తెలిపారు.చేనేత వర్గం అనేక సమస్యలను ఎదుర్కొంటోందని, రాజకీయ ప్రాతినిధ్యం ఉంటే వాటిని పాలకుల దృష్టికి సమర్థంగా తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. చేనేతలకు సీట్లు కేటాయించి తగిన ప్రాధాన్యం కల్పించాలని, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో చేనేత అభ్యర్థులకు అవకాశం కల్పించాలని,పోటీకి సిద్ధంగా ఉన్న అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించి గెలిపించుకునేందుకు చేనేత వర్గం సిద్ధంగా ఉందన్నారు. కూటమికి చేనేత వర్గం అండగా ఉందని, అందుకు తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పించి సీట్లు కేటాయించాలని కోరారు.చేనేత కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ను కలిసి తమ అభ్యర్థనను వివరించినట్లు వారు తెలిపారు. చేనేత అభ్యర్థులకు 'బి-ఫారం'లు ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. రాజ్యాంగబద్ధ పదవుల్లోనూ చేనేత వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అవకాశాలు పెంచుతామని కూటమి ప్రభుత్వం ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం నగరంలోని 62 డివిజన్లలో రాజకీయంగా చురుగ్గా ఉన్న చేనేత నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. చేనేత వర్గం కూటమికి ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సాయం వంటి సంక్షేమ కార్యక్రమాలతో చేనేత కుటుంబాలకు మేలు జరుగుతోందని నాయకులు తెలిపారు.

# గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
### సత్యం, అహింస, ఐక్యత, స్వచ్ఛతను ఆచరించాలి: కలెక్టర్ డా. ఏ.సిరి
### ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపించిన మహనేత గాంధీజీ: ఎమ్మెల్యే గౌరు చరిత



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 2)** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని వాటి సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కర్నూలు కలెక్టరేట్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి కలెక్టర్ డా. ఏ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, డీఆర్వో వెంకటనారాయణమ్మ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన మార్గం భారతదేశానికే కాకుండా ప్రపంచానికే ఆదర్శప్రాయమన్నారు. గాంధీజీ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకోవడంతో పాటు వాటిని ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సత్యం, అహింస, కులమతాల మధ్య ఐక్యత, దేశ సమగ్రత, సమసమాజ స్థాపన, స్వచ్ఛత వంటి గాంధీజీ సిద్ధాంతాలను ప్రజలు పాటించాలని సూచించారు. హింసకు తావులేని ప్రశాంత వాతావరణాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నేటి యువత హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించి సమాజం పట్ల బాధ్యతగా నడుచుకోవాలని కలెక్టర్ కోరారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపించిన మహానుభావుడని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ శాంతి, అహింస, త్యాగం, సేవా భావాలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి పౌరుడు దేశం పట్ల ప్రేమ, బాధ్యతతో వ్యవహరిస్తూ సమాజ సేవకు ముందుకు రావాలని కోరారు.గాంధీజీ స్వచ్ఛతకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ముందుకు సాగాలని, దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు పౌరులందరూ తమ వంతు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, తహసీల్దార్ రవికుమార్, రాంభూపాల్ చౌదరి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ రామేశ్వరరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుమంత్ చౌదరి, మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత రాజశేఖర్, మేనేజర్ విల్సన్, పాఠశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

## పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకర సమాజం సాధ్యం -స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అందుకున్న 68 మంది అవార్డు గ్రహీతలకు అభినందనలు

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)**
పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లాలో స్వచ్ఛత, పారిశుద్ధ్యం, పరిశుభ్రత తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వివిధ కేటగిరీలకు చెందిన 68 మంది అవార్డు గ్రహీతలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యతగా భావించకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. రహదారులు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను విచ్చలవిడిగా పడేయడం వల్ల పరిసరాల పరిశుభ్రత దెబ్బతినడంతో పాటు ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయడం, తడి–పొడి చెత్తను వేర్వేరుగా అందించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అలవాట్లను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ ప్రజల సహకారం లేకుండా సంపూర్ణ స్వచ్ఛత సాధ్యం కాదన్నారు. చెత్త సేకరణ, తరలింపు, పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దేవాలయాలు, పర్యాటక ప్రదేశాలు, ప్రజలు అధికంగా సందర్శించే ప్రాంతాల్లో పరిశుభ్రత, నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. మన సంప్రదాయాలు, ఆచారాలను పాటిస్తూనే పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పరిశుభ్రత విషయంలో ఇప్పటికే సాధించిన ప్రగతిని నిలబెట్టుకోవడంతో పాటు మరింత మెరుగైన ప్రమాణాలను సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛత, పారిశుద్ధ్యం రంగాల్లో విశిష్ట సేవలు అందించి అవార్డులు అందుకున్న 68 మంది గ్రహీతలను అభినందిస్తూ.. వారి సేవలు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే పరిశుభ్రమైన నంద్యాల జిల్లాను నిర్మించగలమని వారు పేర్కొన్నారు.




**స్వచ్ఛత సామాజిక బాధ్యతగా మారాలి**

**: జిల్లా కలెక్టర్ రాజకుమారిలి**

స్వచ్ఛత అనేది కేవలం ఒక కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరిష్ర వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక ఉద్యమంగా మారినప్పుడే పరిశుభ్రమైన సమాజాన్ని నిర్మించగలమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 'స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర' లక్ష్యంతో, కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్' లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, ఆర్థికంగా పరిపుష్టిగా జీవించాలన్నదే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని, ఉత్తమ ఆచరణలను అమలు చేస్తున్న సంస్థలను, నూతన ఆలోచనలను ఆచరణలో పెడుతున్న వారిని ప్రోత్సహించేందుకు గాంధీజీ జయంతి రోజున స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు

**మాటల్లో కాకుండా చేతల్లో స్వచ్ఛతను చూపాలి**

స్వచ్ఛత గురించి మాట్లాడటం సులభమే అయినప్పటికీ, దానిని నిత్య జీవితంలో ఆచరించడం ముఖ్యమని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన పరిసరాలు కావాలంటే మన ఆలోచనలు, అలవాట్లు, చర్యలు కూడా పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం గ్రీన్ అంబాసిడర్లు, పారిశుధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. వారికి అవసరమైన గ్లౌజులు, బూట్లు, క్యాప్‌లు, ఏప్రాన్‌లు వంటి రక్షణ పరికరాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్నది కూడా సమాజం ఆలోచించాల్సిన బాధ్యత ఉందన్నారు. పారిశుధ్య కార్మికులను గౌరవంగా పలకరించడం ద్వారా వారి సేవలకు తగిన గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

**'మనది' అనే భావనతో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి**

రోడ్లు, డ్రెయిన్లు, పాఠశాలలు, ఆసుపత్రులు తదితర ప్రభుత్వ ఆస్తులు ప్రజల పన్నుల సొమ్ముతో నిర్మించినవేనని కలెక్టర్ తెలిపారు. "ఇది ప్రభుత్వ ఆస్తి కాదు.. మన ఆస్తి" అనే భావన ప్రతి ఒక్కరిలో ఏర్పడినప్పుడే స్వచ్ఛత, సంరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడాన్ని ప్రశ్నించే సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. చెత్త పేరుకుపోవడం వల్ల ఈగలు, దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశముందని, ప్రజారోగ్యానికి హాని కలిగించే విధంగా వ్యవహరించే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. కార్యాలయాలు, ఇళ్లు, వాణిజ్య సంస్థల్లో వినియోగించిన టీ కప్పులు, ప్లేట్లు తదితర వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్‌బిన్లలోనే వేయాలని కోరారు.

**పర్యాటక ప్రాంతాలకు 'స్వచ్ఛ పథం' అవసరం**

శ్రీశైలం, మహానంది, యాగంటి, అహోబిలం వంటి ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యాటక ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తుంటారని కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లో ఇరువైపులా చెత్త కుప్పలు లేకుండా పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రత్యేకంగా శ్రీశైలం, పాతాళగంగ వంటి పవిత్ర జలాశయాల్లో చెత్త వేయడం, సబ్బులు, షాంపూలు





ఉపయోగించడం ద్వారా నీటిని కలుషితం చేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. నీటి వనరుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హెచ్చరికలు, సందేశాత్మక బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నదులు, చెరువులు, ఇతర జల వనరులను పరిశుభ్రంగా ఉంచడం భవిష్యత్ తరాలకు మనం అందించే అత్యంత విలువైన బాధ్యత అని పేర్కొన్నారు.

**ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి**

ప్లాస్టిక్ రహిత నంద్యాల సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణంతో పాటు జంతువుల ఆరోగ్యానికి కూడా తీవ్ర ముప్పుగా మారుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా పేపర్ కవర్లు, జనపనార (జూట్) సంచులు, మొక్కజొన్న పీచుతో తయారు చేసిన పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని కోరారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్ల నుంచి ఆహారం తీసుకువెళ్లేటప్పుడు సొంత క్యారియర్లను వినియోగించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.

**వ్యర్థాల నిర్వహణకు వినూత్న చర్యలు**

నంద్యాలలో మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో ఉత్పత్తయ్యే వ్యర్థాల నిర్వహణకు రూ.17 లక్షల వ్యయంతో బయో డైజెస్టర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రోజుకు సుమారు 1,000 కిలోల వ్యర్థాలను ప్రాసెస్ చేసి ఎరువుగా మార్చే ఈ విధానాన్ని వ్యవసాయ భూములు, కిచెన్ గార్డెన్లకు ఉపయోగించుకోవచ్చని వివరించారు. ఇళ్ల నుంచి ప్లాస్టిక్, వేస్ట్ సీసాలు, పాత వస్తువులు తదితర వ్యర్థాలను సేకరించేందుకు 'స్వచ్ఛ రథం' కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇంటి స్థాయిలోనే వ్యర్థాలను వేరు చేసి నిర్వహించడం, కంపోస్ట్ తయారు చేయడం, ఇంకుడు గుంతలు, కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు చేయడం వంటి ఉత్తమ పద్ధతులను అవలంబిస్తున్న వారిని ప్రోత్సహించేందుకు అవార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. గృహ వ్యర్థాల నుంచి కంపోస్ట్ తయారీ, సోక్ పిట్స్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి సుమారు రూ.6 వేల వరకు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

**33 శాతం అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవాలి**

నంద్యాల జిల్లాలో సుమారు 33 శాతం అటవీ ప్రాంతం ఉండటం ఎంతో విశేషమని, ఈ హరిత సంపదను పరిరక్షిస్తూ జిల్లాలో గ్రీన్ కవరేజ్‌ను మరింత పెంచాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. పారిశుధ్య కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమలు, ప్రజలు చేస్తున్న సేవలను అభినందించారు. చెరువుల ప్రక్షాళన, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో మరిన్ని సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు.

**ప్రజారోగ్య పరిరక్షణలో వ్యక్తిగత బాధ్యత కీలకం**

నంద్యాల బస్‌స్టేషన్‌కు ప్రతిరోజూ సుమారు 20 వేల మంది రాకపోకలు సాగిస్తారని, ఇలాంటి రద్దీ ప్రాంతాల్లో మరుగుదొడ్లు, పారిశుధ్య వసతుల నిర్వహణ సవాలుతో కూడుకున్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా మరుగుదొడ్లను పరిశుభ్రంగా వినియోగించాలని, చెత్తను నిర్దేశిత డస్ట్‌బిన్లలోనే వేయాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. బయట లభించే వేయించిన ఆహార పదార్థాలు, నూడుల్స్, పానీపూరీ వంటి ఆహార పదార్థాల తయారీలో నూనెను పదేపదే వినియోగించడం ఆరోగ్యానికి హానికరమని, ఆహార భద్రత, పరిశుభ్రతపై ప్రజలు జాగ్రత్త వహించాలని కోరారు.

**స్వచ్ఛతే ఆరోగ్యానికి పునాది**

స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం పరస్పరం అనుసంధానమై ఉన్నాయని కలెక్టర్ రాజకుమారి అన్నారు. "స్వచ్ఛమైన నంద్యాల – ఆరోగ్యకరమైన నంద్యాల" లక్ష్య సాధనకు అధికారులు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మన ఇల్లు, మన వీధి, మన గ్రామం, మన పట్టణం పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను మనమే స్వీకరించినప్పుడే స్వచ్ఛాంధ్ర లక్ష్యం సాకారమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోయ కార్పోరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ డి. శేషన్న, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు

**పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్,**

**ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్, తదితరులు**

**71 మందికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అందజేసిన ఎంపీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ**

**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 02,(రిపబ్లిక్ న్యూస్)**
స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు – 2026లో భాగంగా జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గురువారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న అలెగ్జాండర్ హోటల్ లో జరిగింది.

ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, "భారతదేశ అభివృద్ధి అద్దాల మేడల్లో కాదు, గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంది" అనే ఆయన ఆలోచనను వివరించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్' తరహాలోనే, మదనపల్లెలో 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' ప్రారంభించి, రైతుల్లో నాయకత్వ లక్షణాలు మరియు హార్టికల్చర్, అగ్రికల్చర్ రంగాలలో కొత్త టెక్నాలజీని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. హార్టికల్చర్ రంగాన్ని గ్లోబల్ స్థాయిలో నిలిపేందుకు రూ.1 లక్ష కోట్లు కేటాయించగా, అందులో రూ. 40,000 కోట్లు ప్రభుత్వం నుండి, రూ. 60,000 కోట్లు ప్రైవేట్ భాగస్వామ్యంతో కేటాయించారని చెప్పారు. అనంతపురం జిల్లాలో 28 రకాల పండ్ల తోటలు సాగవుతున్నాయన్నారు. జిల్లాలో పాఠశాలలు, దేవాలయాలు,





ఎన్జీవోలు, ఆఫీసులు, బస్టాండ్లు, పంచాయతీ భవనాలను శుభ్రంగా నిర్వహిస్తూ, స్వచ్ఛత కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వివిధ సంస్థలు, వ్యక్తులకు ఈ రోజు అవార్డులు ప్రదానం చేయడం జరిగిందని తెలిపారు. అనంతపురం జిల్లా నీటిని పొదుపుగా వాడుకుంటూ, డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని కొనియాడారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని, వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారికి ఈరోజు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అందించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎన్జీవోలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన సుమారు 71 మందిని 22 కేటగిరీలలో గుర్తించి అవార్డులు ప్రదానం చేశామన్నారు. టాప్ కేటగిరీల వారిని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయించి విజేతలను ఎంపిక చేశారన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి, రాబోయే 3-4 నెలల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నామన్నారు. క్యూ.ఆర్ కోడ్ ద్వారా ప్రతి ఇంటా చెత్త సేకరణ విధానాన్ని మెరుగుపరిచేందుకు ఈ పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నామన్నారు. అవార్డులు సాధించిన విజేతలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. పరిశుభ్రత అంటే కేవలం రోడ్లు మాత్రమే శుభ్రంగా ఉండటం కాదని, మన ఇళ్లతో పాటు వీధులు, గ్రామాలు, మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా, ప్రజల సహకారం లేకపోతే పూర్తి ఫలితం రాదని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని, అప్పుడే బలమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు.

# ఏజెంట్లే ఎల్ఐసి కి పునాదులు...

## బ్రాంచ్ మేనేజర్ పాండురంగ నాయక్...

**అనంతపురం సంక్షేమం, అక్టోబర్ 02,(రిపబ్లిక్ న్యూస్)**



భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి కి ఏజెంట్లే పునాది లాంటి వారని బ్రాంచ్ మేనేజర్ శ్రీ పాండురంగ నాయక్ అన్నారు. లియాపి ( భారతీయ జీవిత బీమా సంస్థ ఏజెంట్ల సమాఖ్య)62వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇక్కడి ఎల్ ఐ సి బ్రాంచ్ 1 కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. లియాపి (భారతీయ జీవిత బీమా సంస్థ ఏజెంట్ల సమాఖ్య ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో నాయక్ గారు మాట్లాడుతూ
ప్రపంచంలోనే భారతీయ జీవిత బీమా సంస్థకు ఒక ప్రత్యేక స్థానం ఉన్నదని అన్నారు.సంస్థ ఇంత బలోపేతం కావడానికి 62 సంవత్సరాల పాటు ఏజెంట్లు చేసిన కృషి పట్టుదలే కారణమన్నారు. ఒకవైపు పాలసీదారులకు మెరుగైన సేవలు అందిస్తూనే మరోవైపు సమస్త బలోపేతానికి ఏజెంట్లు చేసిన కృషి అమోఘమన్నారు. లియాపి (లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ) కడప డివిజన్ నాయకులు సాధనగిరి తిరుపతయ్య మాట్లాడుతూ పాలసీదారులకు జీఎస్టీ ని తొలగించడంలో గాని ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినప్పుడు యుద్ధ ప్రాతిపదికన క్లైమ్లను పరిష్కరిస్తున్నామన్నారు. పాలసీదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు ఎల్ ఐ సి అగ్రభాగాన ఉంటుందన్నారు. కార్యక్రమం ప్రారంభం ముందు లియాపి జెండాను భారత జీవిత బీమా సంస్థ సీనియర్ ఏజెంట్ ఏ.వెంకటనాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం టవర్ క్లాక్ దగ్గర ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి అభివృద్ధి అధికారి అజయ్ కుమార్ లియాపి కడప డివిజన్ అధ్యక్షుడు కే వెంకటేశులు, బి మల్లికార్జునయ్య, బాలం భాస్కర్,ఆర్ వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా, నరేంద్ర, బాలకృష్ణ, ఆదినారాయణ,రామకృష్ణ, మల్లికార్జున్ రెడ్డి, లింగమయ్య తదితర ఏజెంట్లు పాలసీదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండెపోటుతో మృతి చెందిన వైసీపీ అభిమాని బావాజీ

**చౌడేపల్లి ప్రతినిధి అక్టోబరు 02 రిపబ్లిక్ న్యూస్**



చౌడేపల్లి మండలం కోటూరు గ్రామానికి చెందిన యువకుడు ఎస్. బాలాజీ (34) గుండెపోటుతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ రాష్ట్ర మంత్రి, శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు మండల నాయకులు కలసి బావాజీ కుటుంబ సభ్యులకు 36,000 ఆర్థిక సహాయం అందించారు. మండలంలో జరిగే పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తెలియజేసేవాడు. ఇలాంటి వ్యక్తి ఇకపై లేకపోవడం పార్టీకి తీరని లోటుగా ఉంటుందని మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, దామోదర్ రాజు, రుక్మిణమ్మ మండలంలోని వైసిపి నాయకులు బావాజీ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు

## ఎక్సలెన్స్ అవార్డు ఆఫ్ ది ఇయర్ సాధించిన అహోబిలం దేవస్థానం అస్తాన ఫోటోగ్రాఫర్ ఉప్పల ప్రసాద్

**ఆళ్లగడ్డ అక్టోబర్ 2 రిపబ్లిక్ న్యూస్** ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక కమిషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో, "నా భారతదేశం: 80 సంవత్సరాల ప్రజాస్వామ్యం మరియు స్వేచ్ఛ" అనే ఇతివృత్తంతో జాతీయ ఫోటోగ్రఫీ పోటీ లను ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజు నిర్వహించారు.ఈపోటీలలో నంద్యాల జిల్లా ,ఆళ్లగడ్డ మండలం ,అహోబిలానికి చెందిన ఉప్పల ప్రసాద్ , ఆస్థాన ఫోటోగ్రాఫర్, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం,అహోబిలం తీసిన ఫొటోకు "ఎక్స లెన్స్ అవార్డ్ ఆఫ్ థి ఇయర్ 2026"అవార్డ్ ను మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా ాాా లోని గుంటూరు లో ని ఆచార్యనాగుర్జునయూనివర్సిటీ విశ్వావిద్యాలయం లో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలోముఖ్య అతిథి ప్రొఫెసర్




కె. గంగాధర రావువైస్–ఛాన్సలర్ (ఇన్‌చార్జ్), ఏఎన్‌యూవిశిష్ట అతిథులు శ్రీ దొక్కా మాణిక్య వర ప్రసాద్ గారు, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి మాజీ సభ్యులు.శ్రీ ఆర్. మల్లికార్జున రావు, ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఏపీసీసీసీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఅధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం. సురేష్ కుమార్, ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, కామర్స్ & లా, డైరెక్టర్, గాంధీయన్ స్టడీస్ గౌరవ అతిథులు ప్రొఫెసర్ ఆర్. శివ రామ ప్రసాద్, రెక్టార్ (ఇన్‌చార్జ్), ఏఎన్‌యూప్రొఫెసర్ జి. సింహాచలం రిజిస్ట్రార్ ాాచీఖవారి చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగాఉప్పల ప్రసాద్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఛైర్మెన్ తమ్మ శ్రీనివాస్ రెడ్డి ఖీ౼ాా గారికి జ్యూరీ మెంబర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకం

## సత్యం, శాంతి, అహింసతో మహాత్మా గాంధీ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం





**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)**
మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం నంద్యాల పట్టణం గాంధీ చౌక్ సర్కిల్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి మంత్రి, కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ సత్యం, శాంతియుత పోరాటం, జాతి సమైక్యత వంటి విలువలను సమాజానికి అందించిన మహాత్మా గాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా ప్రజలందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలుపుతూ గాంధీజీ చూపిన పోరాట పటిమ, శాంతియుత మార్గం మరియు జాతి సమైక్యతను గుర్తుచేసుకున్నారు. గతంలో గాంధీ జయంతి సమయంలో చల్లటి వాతావరణం ఉండేదని, కానీ ఈ సంవత్సరం వేడి వాతావరణం నెలకొందని తెలిపారు. ఉష్ణోగ్రతలు అత్యధిక స్థాయిలో నమోదవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రాయలసీమ అభివృద్ధికి, ముఖ్యంగా ఉద్యానవన రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. బంగినపల్లి మామిడి వంటి ప్రాంతీయ ప్రత్యేకత కలిగిన ఉద్యాన ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు అనుసంధానించేలా రైతులు ముందుకు రావాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతులు ఐక్యంగా, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలు యుద్ధాలు, హింసాత్మక పోరాటాల ద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించినప్పటికీ, భారతదేశంలో మహాత్మా గాంధీ సత్యం, శాంతి, అహింసలను ఆయుధాలుగా చేసుకుని స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించారని పేర్కొన్నారు. క్విట్ ఇండియా, సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన వంటి ఉద్యమాల ద్వారా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాయుత పోరాటాన్ని బలోపేతం చేశారని కలెక్టర్ వివరించారు. గాంధీజీ చూపిన మార్గం ప్రపంచవ్యాప్తంగా శాంతి, సామాజిక న్యాయం, మానవతా విలువలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలను కలెక్టర్ స్మరించుకున్నారు. ఇండో–పాక్ యుద్ధ సమయంలో ఆయన చూపిన సమయస్ఫూర్తి, నాయకత్వాన్ని కొనియాడారు. దేశ రక్షణలో సైనికుడి పాత్రతో పాటు దేశ ఆహార భద్రతలో రైతు ప్రాధాన్యతను గుర్తించి 'జై జవాన్ – జై కిసాన్' అనే నినాదాన్ని అందించారని తెలిపారు. శాస్త్రి గారి నిజాయితీ, నిరాడంబరత, దేశభక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నేటి, భవిష్యత్ తరాలు ఈ మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

# ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం

## జర్నలిస్టుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం తీర్చాలి- కం డే శ్యామ్






**నంద్యాల అక్టోబర్ 2( రిపబ్లిక్ జ్యూస్):**
జర్నలిస్టుల చిరకాల కోరికలు, న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ , ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు శ్యాంసుందర్ లాల్ కోరారు. 'జర్నలిస్టుల కోరికల దినోత్సవం' సందర్భంగా నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు అధ్యక్షులు మధుబాబు సీనియర్ పాత్రికేయులు జనార్దన్ రెడ్డి రమణారెడ్డి ఉస్మాన్ మాట్లాడుతూ, సమాజ హితం కోసం ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరంతరం శ్రమిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించడం, హెల్త్ కార్డుల ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించడం, పెండింగ్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయడం వంటి ప్రధాన డిమాండ్లను మంత్రి ఫరూక్ గారి దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రం స్వీకరించిన అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా నిలిచే పాత్రికేయుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వక శాశ్వత అధ్యక్షులుగా నంద్యాల బాయికాటి ప్రహ్లాద్ నియామకం..








**నంద్యాల అక్టోబర్ 2( రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వక శాశ్వత అధ్యక్షులుగా నంద్యాల బాయికాటి ప్రహ్లాద్ నియమించారు
గత 1991 నుండి రాష్ట్ర వ్యాప్తంగా దళిత, గిరిజనుల కోసం., ఎన్ ఎస్ యు ఐ జిల్లాఅధ్యక్షులు రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా విద్యార్థి దశ నుండి బాయ్ కాట్ ప్రహ్లాద్ పెద్దాయన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ,, శే,, కోట్ల విజయ భాస్కర రెడ్డి నీతి నిజాయితీ పాలన.అడుగుజాడల్లో ఆదర్శంగా తీసుకొని పని చేశారు నిరంతరము బాధిత ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. 2003 నుండి దళిత చైతన్యం, ఆత్మగౌరవం పత్రికలు సంపాదకులు. నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ సఫయ్ కమిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఉన్నారు.. శుక్రవారం అమరావతిలో జరిగిన రాష్ట్ర కార్యవర్గంలో ఏక్రీవంగా 26 జిల్లా ప్రతినిధులు ఎన్నుకోన్నారు.

# ప్రజల సౌకర్యార్థం తహశీల్దార్ కార్యాలయంలో మరుగుదొడ్ల వసతులు

## స్వచ్ఛతను పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత: కలెక్టర్ జి. రాజకుమారి








**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల తహశీల్దార్ కార్యాలయ సముదాయానికి ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మరుగుదొడ్ల వసతులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ టాయిలెట్ ను సదుపాయాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే తాసిల్దార్ కార్యాలయ సముదాయంలో తాగునీరు, మరుగుదొడ్ల వసతులు లేకపోవడాన్ని గుర్తించి, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మన ఆలోచనలు, మన జీవన విధానంలోనూ స్వచ్ఛతను పాటించినప్పుడే ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించి పాటించాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను నిర్మించడం ఎంత ముఖ్యమో, వాటిని నిరంతరం పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహించడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. అందువల్ల మరుగుదొడ్లను 'పే అండ్ యూజ్' విధానంలో నిర్వహిస్తూ, కేర్‌టేకర్లు, సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో పరిశుభ్రత, నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు చెప్పారు. తహశీల్దార్ కార్యాలయ సముదాయానికి వచ్చే ప్రజలు ఈ సదుపాయాలను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సదుపాయాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడంతో పాటు పనులను వేగంగా పూర్తి చేయడంలో సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసిన సంజీవ్ టీమ్‌ను అభినందించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, వాటిని అందుబాటులోకి తీసుకురావడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తృత ఎన్ఫోర్స్మెంట్ చర్యలు

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన -నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు





**నంద్యాల క్రైం, అక్టోబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా రహదారి ప్రమాదాల నివారణ, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను నియంత్రించడం, ముందస్తు నేరాలను అరికట్టడం, నిషేధిత వస్తువుల అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు విస్తృతంగా ఎన్ఫోర్స్మెంట్ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా పోలీసులు సెప్టెంబర్ మాసంలో విస్తృతంగా ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై డ్రంకన్ అండ్ డ్రైవ్‌పై 914 కేసులు నమోదు చేశారు. ఓపెన్ డ్రింకింగ్‌పై 1,204 కేసులు నమోదు చేశారు. మైనర్ డ్రైవింగ్‌పై 160 కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 83 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని పోలీసులు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగిస్తూ, ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చట్టవ్యతిరేక కార్యకలాపాలు, నిషేధిత వస్తువుల అక్రమ రవాణా, ఇతర నేరాలను అరికట్టేందుకు నిరంతరం ఎన్ఫోర్స్మెంట్ చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నంద్యాల జిల్లా పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉంటే సంబంధిత పోలీసులకు లేదా 112 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## 'సేవా మేరా యోగ్‌దాన్'లో భాగంగా టిడ్కో గృహాల వద్ద విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం

## రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించడాన్ని బాధ్యతగా స్వీకరించాలని వారు పిలుపునిచ్చారు. 'సేవా మేరా యోగ్‌దాన్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఎస్.ఆర్.బి.సి. కాలనీలోని టిడ్కో గృహాల ప్రాంగణంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథులుగా హాజరై స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ సమాజ సంక్షేమం, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యాన్ని పెంపొందించడమే 'సేవా మేరా యోగ్‌దాన్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. టిడ్కో గృహ సముదాయాల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెరిగి, కాలనీ వాసులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించి, అవి ఏపుగా పెరిగేలా స్థానికులు, అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. జిల్లాలో పచ్చదనాన్ని విస్తరించేందుకు వివిధ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ సబ్ కలెక్టర్ ప్రియాంక, ఆర్డీఓ విశ్వనాథ్, తహశీల్దార్లు శ్రీనివాసులు, శ్రీవాణి, మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, టిడ్కో అధికారులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

## రాయికల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

**-తులం బంగారం ఆశపెట్టి గద్దెక్కిన రేవంత్ రెడ్డి మొత్తం పథాకనికే ఎసరు పెట్టే విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరును ఖండిస్తూ, యధా విధంగా కళ్యాణ లక్ష్మీ పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు**





**రాయికల్ మండలం అక్టోబర్, 02( రిపబ్లిక్ న్యూస్)**
దేశంలోనే ఎక్కడలేని విధంగా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించిన కళ్యాణ లక్ష్మి పథకం నేటికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగాజగిత్యాల జిల్లా రాయికల్ మండల మరియు పట్టణ బి. ఆర్ .యస్ పార్టీ ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు ప్రభుత్వ పథకాలు ఎన్నో వస్తాయి, కానీ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మీ పథకం చరిత్రలో నిలచిపోతుందని నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ పథకం ద్వారా దాదాపు 12.71 లక్షల కుటుంబాలకు భరోసా లభించిదని , కానీ తులం బంగారం ఆశపెట్టి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి మొత్తం పథాకనికే ఎసరు పెట్టే విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరును ఖండిస్తూ, యధా విధంగా కళ్యాణ లక్ష్మీ పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు
ఈ కార్యక్రమంలో రాయికల్ మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ , సర్పంచ్ గుమ్మడి సంతోష్ , నాయకులు సిరపురం గంగాధర్, బత్తిని నాగరాజు,కొయ్యాడి మహిపాల్ రెడ్డి, మారంపెల్లి సాయికుమార్,బత్తిని భూమయ్య, హరీష్ రావు, మండ రమేష్, చింతలపెల్లి గంగారెడ్డి, ఇద్దం సుధీర్, భుక్య శంకర్ నాయక్, దుంపల నర్సారెడ్డి,రమాపతిరావు,లాల్ చావ్లా రాజన్న, గాజెంగి నర్సయ్య,ఎనుగంటి రవి, ఎనుగంటి రాములు, దొంతి నాగరాజు, ఆదిరెడ్డి, రుక్కు బాయ్, స్వామిరెడ్డి,గంగమల్లయ్య, సాగర్, గంగాధర్ రావు,సంతోష్ రావు, రాజేశ్వర్ రావు, మాల్యల జలపతిరెడ్డి,వేముల మురళి, కంటే విష్ణు, రవి గౌడ్,నాగిరెడ్డి తిరుపతిరెడ్డి,గంగాధర్, కట్కం సాయి, దారవత్ శ్రీను, రమేష్, రజినీకాంత్, సురేష్, మహేందర్ యాదవ్,షాకీర్ ,సోహైల్, మంజూర్ ఖాన్, బొమ్మకంటి నవీన్, వినోద్, మహేష్, గడ్డం గంగారెడ్డి, నల్ల గంగారెడ్డి,నాగుల మహేష్,మ్యాకల రాజేశం, వెంకటేష్, సతీష్ మరియు బి.ఆర్.యస్ నాయకులు పాల్గొన్నారు...

## జాతీయ అహింస ధ్యాన మహాసభలు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నాంపల్లి హైదరాబాద్ లోప్రారంభం





**రాయికల్ మండలం అక్టోబర్,02( రిపబ్లిక్ న్యూస్)**
జాతీయ అహింస ధ్యాన మహాసభలు ఈరోజు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నాంపల్లి హైదరాబాద్ లో ఐదు రోజుల కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి తెలిపారు
మనమంతా సంకల్పము చేసుకొని జీవహింస చేయకూడదని మూగజీవుల పాపములు కలకల మనకు ఉండకూడదని కాపాడాలి ధాన్యాన్ని ఆచరించాలని గోశాల ను నిర్మించుకోవాలని మూగజీవుల ఆశీస్సులు ఉండాలని అందరూ నెమ్మదిగా అందరూ మాంసారము మానేయాలని ఆరోగ్యానికి హానికరమని బోధించారు అలాగే పత్రీజీ కుమార్తె దివ్య మాట్లాడుతూ ధ్యానం చేయాలని నీకు హాని చేస్తే నాకు అను జరుగుతుందని నేను నీ పని చేయకూడదు మీరు నాకు ఆన్ చేయకూడదని అందరు భావించుకోవాలని నేను ఈ మధ్య పాలు వెన్న కూడా మానేశానని ప్రతి జంతువుని రెండుగా చూసుకోవాలని పత్రీజీ అడుగుజాడల్లో నిరంతరము జరగాలని కోరుకుంటున్నాను ఆచార్య శ్రీనివా మాట్లాడుతూ బ్రహ్మర్షి కృషి వల్ల 40 సంవత్సరాలు నుండి జరుగుతుంది జీవులను చంపవద్దని మనకు ఆ పాపము వద్దని తెలిపారు మాజీ ఎంపీ మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి కూడా పాల్గొన్నారని రాజమౌళి తెలిపాడు

## ప్రపంచానికి ఆదర్శప్రాయుడు మహాత్మా గాంధీ

**జోగిపేట్. మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మహ్మద్.జిశాన్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచానికి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని ఆందోల్జోగిపేట్ మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ జిశాన్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జోగిపేట్ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిశాన్ మాట్లాడుతూ.. సత్యం, అహింస మార్గాల్లో నడిచి దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మా గాంధీ నాయకత్వం వహించారని తెలిపారు. ఆయన జీవితం, సిద్ధాంతాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. మహాత్మా గాంధీ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకునేలా గ్రామపంచాయతీ ఆవరణల్లో, ప్రధాన కూడళ్లలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట్ పట్టణ నాయకులు, పుర ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## తపస్‌కు పెరుగుతున్న మద్దతు!!

**వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రధాన బాధ్యులు తపస్‌లో చేరిక !**

**రాయికల్ మండలం అక్టోబర్,02( రిపబ్లిక్ న్యూస్)**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు విద్యా రంగ అభివృద్ధి, జాతీయ పునర్నిర్మాణ లక్ష్యాలతో ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)కు వివిధ ఉపాధ్యాయ సంఘాల నుంచి మద్దతు పెరుగుతోంది. ఇందులో భాగంగా పీఆర్టీయూ–తెలంగాణ, టీఎస్‌యూటీఎఫ్ సంఘాలకు చెందిన పలువురు ప్రధాన బాధ్యులు తపస్‌లో చేరారు.
రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, సంఘటనా మంత్రి కానుగంటి హన్మంత్ రావు, ఏబీఆర్ఎస్ఎం దక్షిణ మధ్య క్షేత్ర విద్యాలయ ప్రముఖ్ సూరం విష్ణు వర్ధన్ రెడ్డి సమక్షంలో పలువురు ఉపాధ్యాయ నాయకులు తపస్‌లో చేరి సంఘ సభ్యత్వాన్ని స్వీకరించారు.

**తపస్‌లో చేరిన నాయకులు**

పి. శ్రీనివాసరావు పీఆర్టీయూ–తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్



జి. రవీందర్ గౌడ్ పీఆర్టీయూ–తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్
ఎస్. శివాజీ పీఆర్టీయూ–తెలంగాణ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి
ఎస్. విజయ్ పీఆర్టీయూ–తెలంగాణ మేడ్చల్ మండల అధ్యక్షులు
జి. నర్సింహారెడ్డి పీఆర్టీయూ–తెలంగాణ మర్పల్లి మండల అధ్యక్షులు
ఎస్. నర్సింహ యాదవ్ టీఎస్‌యూటీఎఫ్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి
రాచకొండ కార్తీక్ టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు, నవాబ్‌పేట
ఎస్. కిరణ్ కుమార్ ఎస్ఏ (ఫిజికల్ సైన్స్), జడ్పీహెచ్ఎస్ కొర్రెముల

ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ, భారత్‌ను విశ్వగురువుగా నిలపాలనే మహోన్నత లక్ష్యంతో క్షేత్రస్థాయిలో విద్యార్థుల్లో జాతీయ భావన, దేశభక్తి, విలువలతో కూడిన విద్యను పెంపొందిస్తూ భవిష్యత్ భారత నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుకోవడానికి సంఘటిత శక్తి అత్యంత అవసరమని, వ్యక్తిగతంగా కాకుండా అందరూ ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సమస్యల సాధన సాధ్యమవుతుందని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, గౌరవం, విద్యా రంగ ప్రయోజనాల కోసం తపస్ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కొత్తగా చేరిన నాయకులకు స్వాగతం పలుకుతూ, వారి అనుభవాలను సంఘ బలోపేతానికి వినియోగించుకుని క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలమైన ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మిద్దామని తపస్ నాయకులు పిలుపునిచ్చారు. తపస్ లో చేరిన ఉపాధ్యాయులకు తపస్ రాష్ట్ర సేవా విభాగం కన్వీనర్ చెరుకు మహేశ్వర శర్మ అభినందనలు తెలిపారు ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగుదాం“ అని వారు పేర్కొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలకు కర్ర పూజ

**జోగిపేటలో ఘనంగా ప్రారంభమైన ఏర్పాట్లు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)**
శ్రీ దుర్గా భవాని దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణంలోని వీర హనుమాన్ మందిర్ చౌరస్తా వద్ద శుక్రవారం కర్ర పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లకు శ్రీకారం చుడుతూ సాంప్రదాయబద్ధంగా కర్ర పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై నిర్వాహకులు దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో స్నేహ, సిరి & మాత టీమ్ సభ్యులతో పాటు పులుగు గోపాల్, తుపాకుల సునీల్, ఉల్వాల రాజు, గాజుల అనిల్, గణేష్, జగదీష్, మహేష్, కన్నా, హనుమంతు, నికిల్, వసంత్ తదితరులు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని నిర్వాహకు కోరారు



## నిద్రలేచిన రాయికల్ మునిసిపాల్ చైర్మన్, కమిషనర్,పాలకవర్గం

**మురికి కాలువలు సీసీ రోడ్ల ఏర్పాట్లపై పలు వార్డులలో పరిశీలన**







**రాయికల్ మండలం అక్టోబర్,02( రిపబ్లిక్ న్యూస్)**
నిద్ర లేచిన మున్సిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్ పాలకవర్గ సభ్యులు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తో కలిసి మురికి కాలువ నిర్మాణ కొరకై పరిశీలన చేయడం మహా విడ్డూరంగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు ప్రజలకు అవసరం ఉన్న సౌకర్యాలు కల్పించడంలో మున్సిపల్ చైర్మన్ గానీ పాలకవర్గంగానే అధికారులు కానీ పట్టించుకుంటలేరని పలుమార్లు దినపత్రికలలో రావటం చూడడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు అయినా ఇప్పటికైనా ముఖ్యంగా అయిత లక్ష్మీనారాయణ ఇంటి నుండి దువ్వ నవీన్ ఇంటివరకు అండర్ గ్రౌండ్ పైప్ లైన్ వేయాలని అది రాయికల్లో పెద్ద మురికి కాలువ దానికి మాత్రం అండర్ గ్రౌండ్ పైప్ లైన్ తప్పనిసరి!! పలు సమస్యలతో పట్టణం చిన్నాభిన్నం అవుతున్న ఇప్పటికీ పాలకవర్గం అధికారులు చూడడానికి వచ్చారంటే అక్షర్యశీగా ఉందని ప్రజలనుకుంటున్నారు ఇప్పటికైనా ప్రతి వార్డు నుండి సమాచారాన్ని తెప్పించుకుని సీసీ రోడ్లు కానీ మురికి కాలువలు, ఎలక్ట్రిక్ స్తంభాల మరమ్మత్తుల పై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ తిరగడంతోనే ఈ సమస్య పరిష్కారం కాదని ఆఫీసు నుండి ప్రతి వార్డుల సమస్యలు తెలుసుకొని ఆ వార్డులోకి కౌన్సిలర్ అధికారులను పంపి సమాచారం తెప్పించుకోవాలని విద్యావేత్తలు అంటున్నారు
ఇక ఎనిమిదో వార్డ్ లో గల స్మశాన వాటికకు ఇంతవరకు వీధి దీపాలు వెలుగాక విష విషపురుగులతో ప్రాణహాని ఉందని ప్రాణం పోయినా శవాన్ని తీసుకెళ్తే ఈ రోడ్డున రాత్రి వెళితే ప్రాణం పోయే పరిస్థితి ఉంది అని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం డ్రైనేజీ సౌకర్యం మెరుగుపరిచే దిశగా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ అన్నారు. పట్టణంలోని 7,8,9,10 వార్డుల్లో మురికి కాలువ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను అంతర్గత విద్యుత్ పోల్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారుప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిశీలించి, డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన స్థలం, నీటి ప్రవాహ మార్గం, స్థానిక పరిస్థితులపై సిబ్బందితో చర్చించారు. వర్షాకాలంలో మురుకీ నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపేలా డ్రైనేజీ పనులు చేపట్టాలని సూచించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న చైర్మన్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు అదేశిశీచారు ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ మనోహర్,కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్,రాకేష్ నాయక్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,ఎలిగేటి అనిల్కుమార్ , మచ్చ శేఖర్,బత్తిని నాగరాజు, మున్సిపల్ సిబ్బంది ఫయాజ్ ,వినయ్, విద్యుత్తు సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ గాంధీ చౌక్ లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మోర హనుమాన్లు



**రాయికల్ మండలం అక్టోబర్,02( రిపబ్లిక్ న్యూస్)**
జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మోర హనుమాన్లు ఆధ్వర్యంలో, ఈ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ సత్యం, అహింస, శాంతి, ఐక్యత, పరిశుభ్రత మరియు ప్రజాసేవకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ఆయన చూపిన సత్యం మరియు నైతిక విలువలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాండ్ర రమాదేవి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ మహేందర్ బాబు,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వాసం రాజేందర్, బొద్దుల శివ,కటకం రాజేశం, గన్నే రాజరెడ్డి, సామల్ల సత్యనారాయణ,దాసరి గంగాధర్ బొమ్మ కశీటి మురళి, బాపురం నరసయ్య,గట్టుపల్లి నరేష్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఇటిక్యాలలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన “అంగన్ మిలన్ సేవ“లో పాల్గొన్న...

**-బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్,బోగ శ్రావణి**

**రాయికల్ మండలం అక్టోబర్,02( రిపబ్లిక్ న్యూస్)**
“సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్ మిలన్ సేవ“లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన “అంగన్ మిలన్ సేవ“ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్,బోగ శ్రావణి అనంతరం అంగన్‌వాడీ సిబ్బందిని శాలువాలతో సత్కరించి, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారులకు పండ్లు మరియు బిస్కెట్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో మాట్లాడి కేంద్రాల్లోని వసతులు, పిల్లలకు అందుతున్న పోషకాహారం, సేవల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో



ఆత్మ చైర్మన్ కాటి పేల్లి గంగారెడ్డి గ్రామ సర్పంచ్ నీరేటి శ్రీనివాస్ రాయికల్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆకుల మహేష్,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, జిల్లా మహిళా మోర్చా కోశాధికారి గొడ్డండ్ల అనితా, మండల మహిళా మోర్చా



అధ్యక్షురాలు బద్ధం సుజాత , ప్రధాన కార్యదర్శి వట్టిమల్ల శ్రీనివాస్ ,ఏనుగు రవీందర్ రెడ్డి , మండల కార్యదర్శి సుంకిసాల సత్యం, పాక్స్ చైర్మన్ మైపతి రెడ్డి బూత్ అధ్యక్షులు అంజి, రవికిరణ్ ,ఉట్నూర్ నరేష్, గడ్డం సంజీవ్, సాయికుమార్, సీనియర్ నాయకులు కుంట రమేష్ రెడ్డి మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన

**మహిళలు, చిన్నారుల భద్రత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన**

**మాదకద్రవ్యాల నియంత్రణ,రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన**

**పోక్సో చట్టం, బాల్య వివాహాలు, చైల్డ్ పోర్నోగ్రఫీపై అవగాహన**

**అత్యవసర పరిస్థితుల్లో డయల్- 112కు సమాచారం ఇవ్వాలని సూచన**



**నంద్యాల క్రైం, అక్టోబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు వారి సిబ్బంది విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసు అధికారులు వారి సిబ్బంది, శక్తి టీం బృందాలు ఈగల్ టీం సిబ్బంది జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన పరిణామాలను వివరించారు. మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, చైల్డ్ పోర్నోగ్రఫీ, బాల్య వివాహాలు,పోక్సో చట్టం, రహదారి భద్రతా, ట్రాఫిక్ నిబంధనలు, ఉల్లంఘించడం వలన కలిగే పరిణామాలు,సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారులపై నేరాలకు సంబంధించి అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినప్పుడు ప్రజలు



అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-112కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ప్రజల భద్రత, నేరాల నివారణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస మార్గం మనందరికీ ఆదర్శం

**నంద్యాల క్రైం, అక్టోబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):** మహాత్మా గాంధీజీ 157వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సత్యం, అహింస సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని స్వాతంత్ర్య ఉద్యమాన్ని శాంతియుత మార్గంలో నడిపించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీజీ అని పేర్కొన్నారు. ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమం వంటి అనేక ప్రజా ఉద్యమాల ద్వారా దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారిలో స్వరాజ్య స్ఫూర్తిని నింపారని



తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సహనం, సేవా భావం వంటి విలువలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సామరస్యం, శాంతియుత సమాజ నిర్మాణానికి గాంధీజీ ఆలోచనలు నేటికీ మార్గదర్శకంగా



ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ సురేష్, ఆర్ఎస్ఐ కాళీ శ్రీ చరణ్, పోలీస్ సంఘం అధ్యక్షుడు స్వామి నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాలకు చరమగీతం పాడాలి

## నన్నూరులో గాంధీ జయంతి వేడుకలు

**ఓర్వకల్లు: ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 2)**

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోనేర్ సంస్థ కాలేజీ ఆర్డినేటర్ మునిస్వామి పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన "బాల్యవివాహ రహిత గ్రామం" అనే అంశంపై మాట్లాడారు.బాల్యవివాహాల వల్ల బాలికల విద్యకు ఆటంకం ఏర్పడటంతో పాటు వారి భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రతి బాలికకు విద్య, రక్షణ, ఆరోగ్యం, మంచి భవిష్యత్తు కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు Dy. ఎంపీడీఓ : శాంతయ్య జలసంరక్షణ: నాగరాజు సబ్-రిజిస్టర్: ఫైరోజ్ గ్రామ పెద్ద : విశ్వేశ్వర రెడ్డి అపో VBGRAMGపీడీఓ(పంచాయతీ అభివృద్ధి అధికారి): ఎస్ భషీర్నుసా బి ICDC: పద్మ బాల్యవివాహాలను అరికట్టేందుకు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాల్యవివాహం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే



సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది విమల సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, గ్రామ మహిళా పోలీస్, గ్రామ పెద్దలు, కోనేర్ స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సిబ్బంది విమల సూపర్వైజర్ గ్రామస్థులు పాల్గొన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బాల్యవివాహ రహిత గ్రామంగా నన్నూరును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు అలాగే అమ్మాయికి 18 సంవత్సరాలు మరియు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం జరిపించాలి లేనియెడల అమ్మాయి తల్లిదండ్రులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష దీనితోపాటు లక్ష రూపాయల





జరిమానము విధించును అనే వివరించారు చైల్డ్ హెల్ప్లైన్ 1098 కే విమల సూపర్వైజర్ మహిళా పోలీస్ కే భారతి మాధవి లత శ్రీ మహాలక్ష్మి ఏఎన్ఎం ఎం శ్రీలత ఎం వాణి దివ్యత ఎం మద్దిలేటమ్మ ఎం రియాజ్ భాష అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్ గ్రామ పెద్దలు యూత్ లీడర్స్ సంఘం లీడర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహ రహిత గ్రామం కే నాగలాపురం











**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 2)**

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు 02.10.2026 తేదీన గాంధీ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్నటువంటి గ్రామసభలను వేదికగా చేసుకొని ఈరోజు కే నాగలాపురంలో నిర్వహించిన గ్రామసభలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగము మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో కే .నాగలాపురం గ్రామాన్ని ప్రజలందరూ బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్మానం చేస్తూ ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి గ్రామ డెవలప్మెంట్ ఆఫీసర్ పి. రాముడు గారు మాట్లాడుతూ గ్రామ సీమలు దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు అదేవిధంగా ఈరోజు స్థానిక ఎమ్మెల్యే గారు కూడా కే నాగరాపురంలో స్మశాన వాటిక సమీపంలో రోడ్ నిర్మాణ కోసం భూమి పూజ చేయడం అభివృద్ధికి సూచికగా తెలిపారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్-1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డి. సుంకన్న మాట్లాడుతూ

చైల్డ్ హెల్ప్ లైన్-1098 ద్వారా ఆపదలో ఉన్న బాలలకు తక్షణ సహాయం, రక్షణ మరియు అవసరమైన సేవలు అందించేందుకు 24 గంటలపాటు సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బాలలపై హింస, వేధింపులు, బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, బాలల అక్రమ రవాణా, భిక్షాటన వంటి సమస్యలు గుర్తించినప్పుడు వెంటనే 1098కు సమాచారం అందించాలని సూచించారు.

డీసీపీయూ యూనిట్ సోషల్ వర్కర్ నరసింహులు మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేవి ఒక సాంఘిక దురాచారంగా తెలిపారు బాల్య వివాహాలు ముఖ్యంగా బాలికల అభివృద్ధికి అడ్డుగట్టుగా ఏర్పడుతున్నాయని ముఖ్యంగా ఈ బాల్య వివాహాల వల్ల బాలికల యొక్క బంగారు భవిష్యత్తుకు ఆటంకాలుగా ఏర్పడుతుంన్నాయని తెలిపారు. కావున చిన్న వయసులోమరియు చదువుకు కుంటున్న వయసులో అమ్మాయిలకి బాల్య వివాహం చేయడం వల్ల శారీరకంగా మరియు మానసికంగా అనేక రకాల ఇబ్బందులు గురవుతరన్నారు. కావున అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తయిన తర్వాతనే వివాహాలు చేయాలని తెలిపారు ఒకవేళ చిన్న వయసులో వివాహాలు చేస్తే లక్ష రూపాయల వరకు జరిమానా మరియు రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు నాన్ బేలబుల్ వారింటి ఉంటుందని తెలిపారు అయితే ఈరోజు గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామ ప్రజలందరూ నాగలాపురం గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి ముందుకు రావడం ఒక శుభ సూచికగా అభివర్ణించారు. ప్రతి బాలుడికి సురక్షితమైన వాతావరణం, విద్య, ఆరోగ్యం మరియు రక్షణ కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాలల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని గ్రామ ప్రజలకు సూచించారు.

అలాగే గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ రాముడు, విఆర్ఓ వెంకట క్రిష్ణ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుధావతి, DWMA అధికారి అంగన్వాడి కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గాంధీశాస్త్రి జయంతి వేడుకల్లో స్వచ్ఛ భారత్‌కు పెద్దపీట



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ అక్టోబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)**

లింగంపల్లి:బీహెచ్ఈఎల్‌లో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ ఈడీ జి. సుబ్రహ్మణ్యం, జీఎం హెచ్ఆర్ శ్రీమతి సంధ్యాకర్, బీడబ్ల్యూసీ జీఎస్పీ వినోద్ కుమార్ తదితర అధికారులు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం స్వచ్ఛ భారత్ స్పెషల్ క్యాంపెయిన్ 6.0లో భాగంగా లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం ఆవరణలో పూల మొక్కలు నాటారు. పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ, పరిశుభ్రమైన పరిసరాల పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యతను చాటిచెప్పేలా ప్రతిజ్ఞ చేశారు.అనంతరం మహాత్మా గాంధీ విగ్రహం నుంచి నెహ్రూ పార్క్ వరకు స్వచ్ఛతా వాక్ నిర్వహించారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు పరిశుభ్రమైన పరిసరాల ప్రాధాన్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీహెచ్ఈఎల్ ఈడీ జి. సుబ్రహ్మణ్యం, జీఎం హెచ్ఆర్ శ్రీమతి సంధ్యాకర్, బీడబ్ల్యూసీ జీఎస్పీ వినోద్ కుమార్‌తో పాటు జీఎంలు, ఏజీఎంలు, డీఆర్వోలు, బీడబ్ల్యూసీ కార్యవర్గ సభ్యులు, వివిధ యూనియన్ నాయకులు, అసోసియేషన్ల సభ్యులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి వారోత్సవాలు .. ఆలయ పరిధిలో స్వచ్ఛత సేవ



**బండి ఆత్మకూరు,అక్టోబర్ 2,( రిపబ్లిక్ న్యూస్):-** వన్య ప్రాణి వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బండి ఆత్మకూరు మండల అటవీ అధికారి నాసిర్ ఝా ఆధ్వర్యంలో సిబ్బంది ఓంకార క్షేత్రపరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. క్షేత్ర పరిధిలో అక్కడక్కడ పేరుకు పోయిన ప్లాస్టిక్ బాటిళ్లు, ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా రేంజర్ స్థానిక ప్రజలతో పాటు దర్శనానికి వచ్చిన భక్తులకు పర్యావరణం, అటవీ,వన్యప్రాణి సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మేన్ అల్లే చెన్నారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రజలకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలునిచ్చారు. అలాగే అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని తెలియజేస్తూ ప్రజలతో సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ప్రకృతి సంపద,అడవులను, వన్యప్రాణులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ నాగరాజుతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళి



**బండి ఆత్మకూరు, అక్టోబర్ 2,( రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని మండలంలోని వెంగళ రెడ్డి పేట గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి గాంధీజి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను, ప్రజలకు చూపిన మార్గాన్ని ఈ సందర్భంగా స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సత్యం, అహింస, శాంతి, సహనం అనే సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని మహాత్మా గాంధీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపారని డిప్యూటీ ఎంపీడీవో పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ సత్య మార్గాన్ని వీడకుండా, అహింసా పద్ధతిలో ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గాంధీజీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు వెంకటాపురం శ్రీనివాసులు, రామకృష్ణ, పంచాయతీ సెక్రటరీ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# రేగుంట గ్రామంలో గ్రామసభ

## వి.బి.జి. రామ్ జి పథకంపై అవగాహన



**మల్లాపూర్ అక్టోబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రేగుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గౌరవ ఎజూశీ మహేశ్వర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ మాట్లాడుతూ గ్రామంలో VB G Ram G పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి పని రోజులను 100 నుండి 125 రోజులకు పెంచడం జరిగిందని, గ్రామ పారిశుధ్య మరియు అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. Mpo మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధానికి గ్రామ ప్రజలందరూ కృషి చెయ్యాలని సభలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, పంచాయతీ కార్యదర్శి వినీత, కారోబార్ సుధాకర్, AEO వంశీ, పాలక వర్గ సభ్యులు, MLHP దీప్తి, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపేటలో గ్రామసభ

## జల్ జీవన్ మిషన్‌పై అవగాహన



**మల్లాపూర్ అక్టోబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)**

రాఘవపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సర్పంచ్ తోట శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి, జల్ జీవన్ మిషన్‌లో భాగంగా నీటి సంరక్షణ, సద్వినియోగంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై గ్రామసభలో చర్చించారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

జల్ జీవన్ మిషన్‌లో భాగంగా "ఆర్‌ఓ వాటర్ వద్దు.. నల్లా నీరు ముద్దు" అనే సందేశంతో సురక్షితమైన నల్లా నీటి వినియోగం, నీటి వృథా నివారణ, నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో RWS DE తార, AE మహేష్, వ్యవసాయ శాఖ ADA రమేష్, AO లావణ్య, AEO రంజిత్, పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయక్, ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య వార్డ్ సభ్యులు మరియు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది మహిళలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.